స్థాపితము 1926 రిజిస్టర్ నెం. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 194 • హైదరాబాద్ శనివారం 28-7-1962 * • 4 పేజీలు 7 నయాపైసలు

సింహళంలో భూమిపన్నురద్దు

కొలంబో, జులై 26

పరిశీలింపబడిన ప్రత్యక్ష పన్నుల నిరోధక ప్రకారము సింహళంలో భూమి పన్ను రద్దు చేయబడింది. ఇందుకు సంబంధించిన బిల్లు ప్రతినిధుల సభలో ప్రతిపాదించబడింది.

మిగిలిన పన్నులన్నీ కూడా బహుమతి పన్ను, సంపద పన్ను, ఆదాయపు పన్నులలో కలిపి వేయబడ్డాయని కూడా తెలుపబడుతున్నది. ఉర్పుపన్ను, జాతీయాభివృద్ధి పన్ను మున్నగువనికూడా రద్దు పరుపబడ్డాయి.

161697

హర్రాజు

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియచేయునదేమనగా వా స్వంత ఆస్తి 29 గుంటల భూమి ఖాలీయుక్తం 81 సర్వేనెంబరు గలది మరియు వా సొంత ఇల్లు నెం. 1-91 గలది 1962 ఆగస్టు 12 వ తేదిబాడు ఉదయం 11 గంటలకు కొత్త పేట శాఖ పర్థిలో హర్రాజు చేయబడును.

ఇట్లు

నిమ్మల రామచంద్రయ్య వల్దు లక్ష్మయ్య

నివాసము: శేషవగిరి కొత్త పేట శాఖ పర్థి.

'ఇప్పుడు చైనీయులతో మనం సరితూగి పోరాడగలం'

రెండుసంవత్సరాల క్రితంకన్నా సరిహద్దుల్లో పరిస్థితి మెరుగైందని ప్రధాని నెహ్రూ

అలహాబాద్, జులై 27

ఇండియా-చైనా సరిహద్దు పరిస్థితిగమనానర్హంగా అభివృద్ధి చెందిందని ఇప్పుడు చైనీయులతో సరితూగిపోట్లాడగల స్థితిలో మన సైనికులున్నారని ప్రధాని నెహ్రూ నేడు ప్రకటించారు. స్వరాజ్య భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ ఇండియా-చైనా సరిహద్దులో గల లద్దాక్‌లో ఇటీవల జరిగిన సంఘటనల ప్రస్తావించారు.

రెండు సంవత్సరాల క్రితం చైనీయులు ఈ ప్రాంతాన్ని ఆక్రమించుకొన్నప్పుడు ఆ ప్రాంతానికి వెళ్లడానికే వీలులేకుండా ఉండేదని ఇప్పుడు ఆ సరిహద్దు ప్రాంతంలో వేల మైళ్ల రోడ్లు వేయబడి చైనీకులకు అవసర సామాగ్రిని చేరవేయడానికి తగువీధులు కల్పించబడినవని ప్రధాని నెహ్రూ తెలిపారు.

భారతదేశం చైనాతో యుద్ధాన్ని కోరడం లేదు. సంప్రదింపుల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోదలుస్తున్నది అంతమాత్రాన భారతదేశం తనభూభాగంపై దురాక్రమణను సహింపలేదు అనిస్పష్టంచేశారు ప్రధాని గడచిన రెండు సంవత్సరాలలో భారతదేశం గట్టిపృషిచేసి సరిహద్దులోని తన భూభాగాన్ని రక్షణకు అవసరమైనట్లు చేసుకోగలిగినని తన ప్రాంతంలో వేలాది మైళ్ల రోడ్లు నిర్మించామని గడచిన రెండు సంవత్సరాలతో పోల్చిచూస్తే ఇప్పుడు మన పరిస్థితి చాలా మెరుగైందని శ్రీ నెహ్రూ తెలిపారు. ఇప్పుడు ఈ ప్రాంతంలో నిండ్రోక్కుకొని మనం పని చేయవచ్చును ఇంకా సరిహద్దులో మనరక్షణపరిస్థితిని అభివృద్ధి చేయడానికి కృషి చేయగలమని వివరించారు వీరు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా తెలిపారు: కొన్నాళ్ళక్రితం చైనీయులు లద్దాక్ ప్రాంతములో మన గస్తీ కేంద్రాన్ని చుట్టుముట్టారు. మన సైనికులు నిండ్రోక్కుకొని ఉండి చైనీస్ సైనికులకు పురోగమించిన శాల్పాటు జరుపగలమని హెచ్చరించారు. దాని పై చైనీయులు వెనక్కు తగ్గారు. ఇందువల్ల చైనీయులు యుద్ధమువల్ల కాక తెదరింపులవల్లనే మన ప్రాంతాన్ని ఆక్రమింప చూస్తున్నారని స్పష్టమవుతున్నది. మరికొన్నాళ్ళ తరువాత ఇదే ప్రాంతములో ఇంకొక సంఘటన జరిగింది. చైనీయులు మనసైనికులపై శాల్పులు జరుపడమువల్ల ఇద్దరుగాయపడినారు. మన సైనికులు గూడా తప్పనిసరిగా శాల్పులుజరిపారు,అందువల్ల చైనీయులకు ఏమైనా నష్టము కలిగింది ఎవరైనా గాయపడింది లేనిది తెలియదు. చైనాతో మనము యుద్ధాన్ని కోరడములేదు. చైనా గూడా మనతో పోరుకు సందేహిస్తున్నదనే తలుస్తాను. మనము మన సరిహద్దుల రక్షణకు పరనన్నద్ధమై ఉండాలి.

క్యాబినెట్, స్టేటుమంత్రుల మధ్య యేతేడా లేదు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, జులై 27

రాష్ట్ర క్యాబినెట్, స్టేట్ మంత్రులు ఒకే స్థాయికి చెందినవారే దా తలిగి ఉన్నారని వారంతా గవర్నర్ చే నియమితులైన మంత్రివర్గ సభ్యులని వారికి నేటాయించినశాఖ నిర్వహణ ఒకేవిధమైన అధికారాన్ని వారు కలిగి వున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ఆసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయములో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు చెప్పిన జవాబులో పేర్కొన్నారు. క్యాబినెట్ మంత్రులు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణ అజమాయిషీ చేసే అదనపు బాధ్యతను నిర్వహించి శాసన సభావిభాగంచే రూపొందించిన ప్రభుత్వవిధానమును రాష్ట్రంలోని వివిధ శాఖలచే నిరవధికంగా అమలుజరిపేటట్లు చూస్తారని ఆయన చెప్పారు. శాఖ నిర్వహించే శాఖలకు సంబంధించిన అంశాలను మంత్రిమండలి సమావేశంలో చర్చకువచ్చే సమయములో ముఖ్యమంత్రి ఆహ్వానముపై స్టేట్ మంత్రులు మంత్రివర్గ సమావేశాలకు హాజరై తర్కలలో పాల్గొనటం జరుగుతుందని ఆహ్వానము లేకుండానే వారు మంత్రిమండలి సమావేశాలకు రావడానికి వీలున్నదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

రెండు వర్గాలకుచెందిన మంత్రులు శాఖల విషయంలో యేమీ తేడా లేదని మంత్రులందరికి వేలకు వెయ్యి రూపాయలు జీతంయిస్తూ ఉచిత గృహ వసతి కల్పించటం జరుగుతోందని యిల్లు యివ్వనివారికి వేలకు యింటిఅద్దెక్రింద రు.250 లు ప్రభుత్వం వారు దానిభర్తులక్రింద రూ 2 వందలు ముట్టజెప్పబడుతున్నాయన్నారు. స్టేట్, క్యాబినెట్ మంత్రులకు ప్రభుత్వ పరిపాలనా వ్యవహారాల నిర్వహణపై అజమాయిషీచేసే పూర్తి అధికారమున్నదని వారి హోదాలమ గురించి వ్యాఖ్యపరిశీలన చేయబడినదని మంత్రిమండలిలో సభ్యులుగా వారందరు సమిష్టి బాధ్యతను కలిగి వున్నారని యీ సందర్భములో వచ్చిన అనుబంధ ప్రశ్నలకు యిచ్చిన జవాబులో ముఖ్యమంత్రి వివరించారు

గూడూరు సిరమిక్ ఫ్యాక్టరీ కార్మికులకు గృహవసతి

గూడూరులోని ప్రభుత్వ పింగాణీ పరిశ్రమలో పని చేయు కార్మికులకు పరిశ్రమలశాఖ గృహవసతి కల్పించలేదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శ్రీ మునుస్వామికి తెప్పారు. పారిశ్రామిక గృహవసతి సబ్సిడీ పథకము క్రింద రూ, 180122 లఖర్చుతో పారిశ్రామిక కాలనీని కార్మికశాఖ నిర్మించినదని కార్మికశాఖ కమీషనర్ ప్రభుత్వానికి తెలియజేశారని ఆయన అన్నారు.

రాజమండ్రిలో నూలు మిల్లు

రాజమండ్రిలో 50 లక్షల రూపాయల ఖర్చుతో కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్‌ను వేలకొద్దే ప్రతిపాదన ఒకటుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వెల్లడించారు.

హైదరాబాద్ దాపులలో భారీ పరిశ్రమలు

విదేశాల నుంచి వచ్చే పెట్టుబడి సాంకేతిక సహకారంతో పరిశ్రమలు ప్రారంభించే ప్రతిపాదనలేవీ రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో లేవని ఆయన శ్రీ ధర్మభిక్షం ప్రశ్నకు చెప్పిన జవాబులో పేర్కొన్నారు.

సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు, భారీ విద్యుత్ పరికరాల ఉత్పత్తి పరిశ్రమను రష్యా, చెకోస్లవేకియా దేశాల సహకారంతో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ సమీపంలో యేర్పాటు చేయ సంకల్పించిందనీ, విదేశాల సహకారముతో ప్రయివేటు రంగంలో అనేక పరిశ్రమలు వెలకొల్పవలసి ఉన్నాయని కేంద్రమంచి వీటికి తైపెప్పులు లభించాయనీ,సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు భారీ విద్యుత్ పరికరాల ఉత్పత్తి పరిశ్రమ వెలకొల్పుటకు రూ. 10 కోట్లు 85 కోట్లనుంచి 40 కోట్లవరకు వ్యయం కాగలదని అంచనావేయబడిందని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రైవేటు రంగంలో పరిశ్రమలు నిర్మించటం వాటికి సంబంధించిన వివరాలతో కూడిన రిపోర్టులు పరిశీలనపై ఆధారపడి వుంటుందన్నారు. విదేశాలనుంచి ఆర్థిక సాంకేతిక సహకారం పొందుటకు అవసరమైన సహకారం రాష్ట్ర ప్రభుత్వంవద్ద లేదని ముఖ్యమంత్రి చెప్పారు. పరిశ్రమలు వెంటనే ప్రారంభించుటకై ప్రభుత్వం తీసుకొన్న చర్యలను వివరించారు.

వాల్తేరులో నావికుల యింజనీరింగ్ కాలేజీ

వాల్తేరులో నావికుల యింజనీరింగ్ కాలేజీని ప్రారంభించాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదని విద్యా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు శ్రీ సూర్యనారాయణకు తెలియచేశారు. నావికుల పాఠశాలలు కొన్ని వెలకొల్పే ప్రతిపాదన ప్రభుత్వ దృష్టిలో లేదని ఆయన చెప్పారు.

ఆంధ్ర ప్రాంతంలోని హయ్యర్, సెకండరీ గ్రేడ్ ట్రైనింగు పొందు విద్యార్థులకొరకు అక్కడి బేసిక్ ట్రైనింగ్ స్కూళ్ళలో అదనంగా 12 ట్రైనింగ్ సెక్షన్లు ప్రారంభించుటకు ప్రభుత్వం ఉత్తర్వు లిచ్చిందని విద్యా మంత్రి వెల్లడించారు.

విద్యార్థినులకొరకు ట్రైనింగు స్కూళ్ళు ప్రారంభించాలన్న వుద్దేశం ప్రభుత్వానికి లేదని అలాంటి పథకము యేర్పాటు చేయుటకు జిల్లా పరిషత్తులకు అనుమతి యివ్వలేదని ఆయన పేర్కొన్నారు.

'శ్రీశైలము ప్రాజెక్టు మంజూరు చేయించండి'

రాష్ట్రపతికి కర్నూలుజిల్లా కాంగ్రెసువాదుల అభ్యర్థన

కర్నూలు, జులై 27

రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ శ్రీశైలం పంచర్భంచి యీనెల 24 వ తేదీ మధ్యాహ్నం యిక్కడికి తిరిగివచ్చిన తర్వాత ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య ఎం. ఎల్. సీ. వాయకశ్వావ ఒక రాయబారవర్గం ఆయనను కలుసుకొన్నది. ఈ రాయబారవర్గంలో శ్రీయుతులు కె.వి. నర్సప్ప ఎం.ఎల్. ఏ. హెచ్. వెంకటేశ్వరరావు, టి.జి. ఎల్. తిమ్మప్పచెట్టి, డి. పాండురంగారెడ్డి ఎం. ఎల్. సీ; యం. చేమన్న, ఎస్. వాగప్ప, జిల్లా కాంగ్రెసుకార్యవర్గ సభ్యులు కలరు.

శ్రీశైలం ప్రాజెక్టును మంజూరు చేసి దాని నిర్మాణపుపని త్వరలో ప్రారంభమయ్యేటట్లు అది ఒకేదశలో పూర్తి అయ్యేటట్లు చూడవలసిందని ఈ రాయబారవర్గం రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణను కోరింది. తరచూ జ్వరమానికి గురిఅయ్యే రాయలసీమ ప్రాంతపు జిల్లాలకు యీ ప్రాజెక్టు యెక్కువ ప్రయోజనకారి కాగలదన్న అభిప్రాయాన్ని రాయబారం వ్యక్తం చేసింది.

కృష్ణా గోదావరి నదీజలాల పంపకము విషయంలో 1951 లో జరిగిన అంతరాష్ట్ర ఒప్పందం యథాతథంగా అమలులో వుంచవలసిన అవసరమున్నదని రాయబారవర్గం తన అభ్యర్థనలో పేర్కొన్నది. ఆర్థిక రాజకీయ పరిపాలనా విషయక రంగాలలో ప్రజలందరికి సమాన ప్రాతినిధ్యం కల్పించాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేయబడినది. రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ తమను కలుసుకొన్న రాయబారవర్గం తెలిపిన అంశాలను సావధానంగా విన్నారు. ఇంటర్వ్యూ అవకాశాన్ని తమకు కల్పించినందుకు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య రాష్ట్రపతికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్రపతి రాధాకృష్ణ తమను కలసిన జిల్లా కాంగ్రెసు నాయకులతో కలసి ఫొటో తీయించుకొన్నారు.

నాటక బృందాలకు గ్రాంట్లు

న్యూఢిల్లీ, జులై 27

ఇతర ప్రాంతాలలో నాటక బృందాలు అనుసరించే పద్ధతులను పరిశీలించేందుకు వాటికివ్వే ప్రయాణపు గ్రాంట్ల పథకాన్ని 1962-63లోకూడా కొనసాగించాలని భారత ప్రభుత్వము నిర్ణయించింది.

ఇందుకుగాను ఈ యేడాది రు. 4 లక్షలు కేటాయించబడింది. నిరుడు కేటాయించబడిన మొత్తంరు.3లక్షలు. 1961-62లో పరినాటకబృందాలు యీ సౌకర్యాన్ని వినియోగించుకున్నాయి.

జమ్మికుంటమున్సిపాలిటీ

హైదరాబాదు, జులై 27

కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట మున్సిపాలిటీకి ఉపఎన్నిక సెప్టెంబరు నెలలో జరుగుతుంది. జులై 28వ తేదీ నామినేషన్లు దాఖలు చేయడానికి తుదిగడువు స్క్రూటినీజులై 30వ తేదీ ఆగస్టు 8 ఉపసంహరణలు, సెప్టెంబర్ 7న మున్సిపాలిటీ ఓటర్లు పోలింగ్‌లో పాల్గొంటారు.

మద్రాస్ నగరానికి 'ఎ' తరగతి

లభింప చేసేందుకు కృషి

మద్రాస్, జులై 27

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు జీతాలు చెల్లింపులలో అధిక ప్రయోజనాలు చేకూర్చేందుకు మద్రాస్ నగరానికి ఏ తరగతినగరప్రతిపత్తినిలభింపచేయాలని ముఖ్యమంత్రి మరియు మద్రాస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని నేడుమద్రాస్ శాసనసభలో ఆర్థిక మంత్రి ఎమ్. భక్తవత్సలం తెలిపారు.

మద్రాసు అసెంబ్లీలో వాకౌట్

ఏడవరోజుగా కజగం సభ్యుల గైర్‌హాజర్

మద్రాసు, జులై 27

ద్రవిడమున్నేట్ర కజగం జులై 19వ జరిపిన ప్రదర్శనల సందర్భంగా పోలీసులు తీసుకున్న చర్యల్ని గురించి మద్రాసు అసెంబ్లీలో చర్చకు నేటా యించిన సమయం చాలదని ఆక్షేపిస్తూ నేడు అసెంబ్లీనుండి నల్గురు స్వతంత్ర పార్టీ వారు, ముగ్గురు ఫార్వర్డు బ్లాకువారు వాకౌట్ జరిపారు.

కజగం సభ్యులు నేడుకూడా సమావేశానికి హాజరుకాలేదు. కజగం సభ్యుల గైర్‌హాజర్ అవుతూ ఇది 7 వ దినం.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కల్యాణసుందరం చర్చకు గంటసేపు చాలదనీ రెండుగంటలు కావాలని పేర్కొని తన పేరిటగల చర్చా ప్రతిపాదనను ప్రతిపాదించ నిరాకరించారు. దాని తర్వాత వాకౌట్ జరిగింది.

కొంతసేపయిన తర్వాత పాగణేశన్ (స్వతంత్ర) తిరిగి వచ్చారు.

పాట్నాదర్బాంగాహౌస్ సర్జన్లపని మానివేత

పాట్నా, జులై 27

పాట్నా దర్బాంగా వైద్య కళాశాలలో పనిచేసే 152 మంది హౌస్ సర్జన్లుఎక్కువవేతనాలను ఉద్యోగసౌకర్యాలను కోరుతూ నేటి ఉదయం నుండి పనిమానివేశారు.

ఈ హౌస్ సర్జన్ల కోర్కె జూన్ 8వ తేదీతో లభించింది. వారి వారిని బాధ్యతల నుండి తొలగించక పని చేయించుకున్నారు, వీరు పనిని మానడలచిన మానవచ్చును కాపున ప్రస్తుత పరిస్థితిని సమ్మెగా వర్ణించ వీలులేదని వీరి ప్రతినిధి ఒకరు తెలిపారు.

సంతృప్తిని మించేసహజ ఆరోగ్యం లేదు

పరిస్థితులు కాకపోయినా వాటిని అవగాహన చేసుకునే దృక్పథం మన అధీనంలోనిదే

మానవ సేవ మాధవ సేవగా గుర్తించాలి: రాష్ట్రపతి

హైదరాబాద్, జులై 27

"పీడిత మానవసేవ చేసేవాడే మాధవ సేవ నిజంగా చేసే వ్యక్తి అవుతాడు. సాధారణ ప్రజలకు సేవచేసి వారి జీవనస్థాయిని పెంచే గొప్ప అవకాశం యీనాడు తమకున్నట్లు దేశ పాలకులు గ్రహించాలి. నిజంగా మనం భగవంతుని నమ్మి ఆరాధించే వారమే అయితే మన ప్రజల జీవనస్థాయిని పెంచడానికి సాయశక్తులా కృషి చేయాలి" అని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ నేడు ఉద్బోధించారు.

ఈ ఉదయం డా॥ రాధాకృష్ణ ఉస్మానియా మెడికల్ కాలేజీ మెడికల్ సైన్సెస్ సంస్థకు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ వాటికి మన దేశంలో అనేక గ్రామాలకు సరైన మంచినీటి సౌకర్యం, మురుగు పారుదల సౌకర్యము లేవు. నీటి సప్లయి, గృహ నిర్మాణ పథకాలఅమలులో ప్రభుత్వానికి పౌర్ పర్యేసులకు మధ్య [illegible] అవసరం అని [illegible]

సరైన ఆహార [illegible] కరాహారం లేనంద [illegible] వస్తున్నవి. ఈ [illegible] నికి ప్రజల ఆర్థిక స్థి[illegible] అభివృద్ధిలేని దరిద్ర మానవుడు కుమిలి [illegible] ఈ వాతావరణాన్ని [illegible] వంతమయిన, ఆంటు[illegible] వాతావరణం ఏర్పడ[illegible] పరిశ్రమలలో ఉద్దేశ[illegible] రాష్ట్రపతి చెప్పారు.

మెడికల్ సైన్సె[illegible] చర్యని విశాఖపట్నం [illegible] భవనాన్ని సమకూ[illegible] యూనివర్సిటీకి, ప్రభు[illegible] వందించారు. పర్యవేక్ష[illegible] సైన్సెస్ పాటిస్తున్న ప్రగతి ఉంచుకొని మనకూడా [illegible] అయన కోరారు.

మన ప్రాచీన వైద్య విధాన[illegible] ప్రాతిపదిక సిద్ధాంతము యీ [illegible] కూడా పరిగణనీయమయినవే. [illegible] శాస్త్రాన్ని ఆయు ర్వేద మం[illegible] అది జీవన శాస్త్రం. దాన్ని శాస్త్రం అని అనలేము. కాగా వైద్యశాస్త్రం జీవితమూ ఆరోగ్య స్థితుల సహజ దృక్పథంతో కూడి[illegible] డా॥ రాధాకృష్ణ వివరించారు ఆయుర్వేదం రోగిని ఒక వ్యక్తిగా - మనసా, కాయా, స్వాస్థ్యరీత్యా పరిగణించింది. శరీరం ప్రభావం మనస్సు మీద ఉంటుంది; అలాగే మనస్సు ప్రభావం శరీరం మీద కూడా ఉంటుంది. బాధలుంటే నుదుట ముడతలేర్పడుతాయి, మనస్సులో మచ్చలేర్పడుతాయి. కాబట్టి బాధల్ని తొలగించుకో దలిచినవ్యక్తి ఉన్నస్థితిని యథాతథంగా స్వీకరించ గలగడము నేర్చుకోవాలి. సంఘటనలు మన అధీనంలో ఉండకపోవచ్చు. కాని అంఘటనల పట్ల మన దృక్పథాన్ని దిదుకో[illegible] రెడ్డి ప్రసంగిస్తూ ఒకవంక కాశ్మీర్ సమస్య, మరోవంక లద్దాక్ వ్యవహారం, అనేక రంగాలలో అనేక సమస్యలు చుట్టూముట్టిఉన్న ఈతరుణంలో డా॥ రాధాకృష్ణవంటి సహోన్నత స్థాయి గల వేత్త మనకు రాష్ట్రపతి కావడం అదృష్టమన్నారు. డా॥ రాధాకృష్ణ రాష్ట్రపతిగా శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నందున మనం అంతా సురక్షిత పాలనలో ఉండగలమన్న విశ్వాసం ఉన్నదన్నారు. కేంద్ర తలపోసిన పథకాలన్నింటికీ ఆంధ్రప్రదేశ్ ఉడతా భక్తి అన్ని విధాల సహాయ సహకారాలందించగలదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు డా॥ కె. ఎస్. రావు రాష్ట్రపతికి స్వాగతం తెలుపుతూ రాష్ట్రమంతటా ఇతర సంస్థలతో కలిసి అండర్ గ్రాడ్యుయేట్, పోస్టుగ్రాడ్యుయేట్ వైద్యవిద్యాసౌకర్యాలు కల్పించగలమన్నారు. మెడికల్ సైన్సెస్ సంస్థలో వందలు పోస్టుగ్రాడ్యుయేట్లు, టీచర్లు అధునాతన విధానాల్ని వేర్వడమేశాక సాంఘిక రోగ నిరోధక విధానాలలో అధునాతన పరిణామాల్ని బోధించడానికి పరిశోధనలు చేయడానికి అవకాశము వుండగలదన్నారు.

సంస్థ ప్రిన్సిపాల్ డా॥ చలపతిరావు వాయిదు నివేదిక సమర్పించారు. వైద్యశాఖ కార్యదర్శి శ్రీ వి. కృష్ణస్వామి ధన్యవాదాలర్పించారు.

సమగ్ర పంచాయతీ చట్టాల సంయుక్త సెలెక్ట్ కమిటీకి నివేదన

హైదరాబాద్, జులై 27

ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలందు వేర్వేరుగాఉన్న గ్రామ పంచాయతీ చట్టాల్ని సమన్వయపరిచి కొన్ని సవరణలతో ఒక గ్రామ చట్టాన్ని రూపొందించేందుకు నేడు అసెంబ్లీలో ప్రణాళికల శాఖ డా॥ ఎం. చెన్నారెడ్డి ప్రతిపాదించిన బిల్లును 83 మంది గల సంయుక్త సెలెక్టు కమిటీకి నివేదించడానికి నిర్ణయించబడింది.

[illegible]పుడు ప్రతిపాదింపబడిన బిల్లు [illegible]నుపటి శాసనసభలో సెలెక్టు కమిటీకి నివేదించగా ఆ సెలెక్టుకమిటీ స్థిరపరచిన అంశాలతోనే తయారైందనీ బిల్లు అప్పటి శాసనసభ ఉండగా ఆమోదింపబడక పోయినందున అది మురిగిపోగా తిరిగి యీ బిల్లుతేవాల్సి వచ్చిందనీ డా॥ చెన్నారెడ్డి తెప్పారు. ఈ బిల్లు ప్రకారం పంచాయత్ సభ్యుల కాలవ్యవధి ఐదేళ్ళకు పెంచబడుతున్నది

గ్రామ సభల అవకాశం

ఈకొత్త బిల్లుప్రకారం గ్రామంలోని ఓటర్లందరూ సభ్యులుగా ఉండే గ్రామ సభ ఒకటి ఏర్పాటవుతుంది. ఈగ్రామ సభకు కొత్తప్రశ్నల ప్రతిపాదనలుగాని ప్రశ్నల పెచ్చింపు ప్రతిపాదనలుగాని వార్షిక ఆయవ్యయాల ఆడిట్ నివేదికగాని, ఆయేటి కార్యక్రమంగాని బడ్జెట్‌లో చేర్చబడకుండా ఉండితేపట్టబడవలసివచ్చే కొత్తఅంశంగాని గ్రామ పంచాయతీచే నివేదించ బడుతాయి. గ్రామసభ వాటిని పరిశీలించి యిచ్చే సూచనలను పంచాయతీ గమనించాల్సి ఉంటుంది.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ లక్ష్యాన్ని అనుసరించి ఈబిల్లుద్వారా పంచాయతులకు అధికారాలు ఎక్కువగా ఇవ్వబడుతాయి. ఇకపై పంచాయతీ సభ్యుల ఎన్నిక ప్రజాస్వామ్య విధానాను గుణంగా రహస్యబ్యాలెట్ పద్ధతినే జరుగుతుంది. కొత్తబిల్లు అమలులోకివస్తే సర్ పంచ్‌నుగాని ఉపసర్ పంచ్‌నుగాని విశ్వాసరాహిత్య తీర్మానముతో తొలగించవచ్చు. ప్రభుత్వ సూచనలను అనుసరించి పంచాయతులు ఇండ్లపన్ను, వృత్తిపన్ను,తదితర

(వివరి పేజీ చూడుడు.)

హైదరాబాదులో డాక్టరు గోపాలరెడ్డి

కేంద్ర, సమాచారమంత్రిత్వశాఖ కార్యాలయాల సందర్శన

హైదరాబాదు, జులై 27

రేడియో, సమాచార మంత్రి డాక్టరు బి. గోపాలరెడ్డి ఈవేళ హైదరాబాదు, సికింద్రాబాదులలో ఉన్న రేడియో, సమాచారమంత్రిత్వశాఖకు చెందిన, వివిధ కార్యాలయాలను సందర్శించారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలో ఆయన పత్రికా సంపాదకులనూ, విలేఖరులనూ కలుసుకొని పత్రికల సమస్యల గురించి ఇష్టాగోష్ఠి సంభాషణలు జరిపారు.

పంచవర్ష ప్రణాళిక ప్రచారశాఖ ప్రాంతీయ కార్యాలయాన్ని మంత్రి సందర్శించారు. కార్యాలయాధికారి శ్రీ పి. ఎస్, వి. రావు మంత్రికి స్వాగతమిచ్చి ఆయనకు కార్యాలయం చూపించారు.

డాక్టరు గోపాలరెడ్డి సికిందరాబాదులోని ఫిల్మ్సుడివిజను కార్యాలయాన్నికూడా చూశారు. ఆ కార్యాలయం వివిధంగా పనిచేస్తున్నది స్వయముగా తెలుసుకున్నారు.

మధ్యాహ్నం రేడియో సమాచార మంత్రి ఉస్మానియా యూనివర్సిటీలో టాగూరు ఆడిటోరియంను సందర్శించారు.

ఆషాఢ పూజ (బోనాలు)

ఊరేగింపు ప్రతిసంవత్సరం వలె ఈసంవత్సరము కూడా 29 జులై సాయంకాలము 4-30 గంటలకు మహారాజ్ గంజ్ లేయన్ దూద్ బావులి శ్రీఅమ్మవారి గుడి వత్తెరువాజుండి ప్రారంభమై పాత బేగంబజారు, ఉందానగరు నుండి మహావీర్ నగరము చేరును.

ఇబ్రహీంపట్నం బ్లాకులో టీచర్ల దుస్థితి

శ్రీ నరసింగరావు సన్మాన సభలో ప్రస్తావన

(స్వ. వి.)

హైదరాబాదు, జులై 27

మెదక్ జిల్లా సమితి ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు జులై 21 న ప్రభుత్వోపాధ్యాయ శిక్షణాలయములో యిటీవల జరిగిన సమావేశమందలి ఎన్నిక అయిన శ్రీ పోల్సాని నరసింగరావుకు స్వాగతమిచ్చుటకు సందర్భమున, ఉపాధ్యాయ ప్రతినిధులు ఇబ్రహీంపట్నం బ్లాకులో 1958 నుండి కొంతమంది ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్లు మంజూరు కాలేదనియు, ఈ బకాయిలకు విషయములో ఏ సూచనలు పుట్టించకపోవడం విడ్డూరమనియు, ఎన్నికల ఆధారముచున్నదని ఆరోపించారు. నిజానికు హైదరాబాదు జిల్లా పరిషత్ ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ తోటా ఆనందరావు అధ్యక్షత వహించారు. శాసనమండలి సభ్యులు శ్రీ పి. వి. రామారావు మాట్లాడుతూ నరసింగరావు వికేంద్రీకరణను ప్రారంభంలో ఉత్సాహముతో ఆహ్వానించిన ఉపాధ్యాయులకు పంచాయతీ రాజ్యము నిరాశాజనకముగ మారినదనియు, తగు ప్రతిపత్తి వారికి కలుగచేయబడుట లేదనియు, ఉపాధ్యాయుల సంక్షేమము, సమర్థవంతమైన నిర్వహణలకు సత్వరం బ్లాక్, పరిషత్ స్థాయిలలో ప్రభుత్వము "ఎజ్యుకేషన్ బోర్డు" లను నెలకొల్పాలని సూచించారు. రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వామనరావు అంజుట్టి, ఉపాధ్యక్షులు శ్రీ సి. రామయ్య, హుజురాబాదు సెక్టర్ అధ్యక్షులు శ్రీ కె. జగదీశ్వరరావు, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు శ్రీయం. సత్యనారాయణరావు, శ్రీ పి. వి. రామకృష్ణారావు, తమ ప్రసంగాలలో ఎన్నికల ముందలి విభేదములను విస్మరించి ఉపాధ్యాయసంఘ ఐక్యతా పటిష్ఠతకు కృషి చేయాలని ఉద్ఘాటించారు. శ్రీ నరసింగరావు వ్యక్తిగత గుణగణాలను పలువురు ప్రశంసించారు. హైదరాబాదుజిల్లా సంఘ కార్యదర్శి శ్రీ కె. డి. సంజీవరావు అతిథులను ఆహ్వానించారు. జిల్లా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ టి. నారాయణాచారి, మెదక్ సమితి సంఘము తరపున శ్రీ సోమయ, కృతజ్ఞతాభివందనములర్పించారు సన్మానసభకుముందు జరిగిన ఎన్నికలో శ్రీ గోవిందరావు స్థానే శ్రీ జయరాములు మెదక్ సమితి సంఘ అధ్యక్షులుగ ఎన్నికయిరి. శ్రీ నరసింగరావు సన్మానసభ సందర్భమున జరిగిన ప్రత్యేక అల్పాహారవిందుకు సమితి బ్లాక్ అధ్యక్షులు శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డి ప్రభృతులు కోజరైరి.

ప్రతిష్ఠ
డి. గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు
ఆయుర్వేదాశ్రమం

నేటి రాత్రి
గాంధోలి ప్రొడక్షన్స్:
లుటేరా

నసీర్ ఖాన్, జమీన్, తేగంపార, నజీర్ హుసేన్, డేవిడ్, ఓంప్రకాశ్.
కృతత్వం: రవీంద్ర సంగీతం: సి. రామ్‌చంద్ర
లిరిక్స్: రాజేంద్ర కృష్ణ.
స్టేట్ - నయాపూల్.
జీయా- మల్లేపల్లి.
ఆటలు: 3-30, 6-30, 9-30.
సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ విడుదల.

శుభకృత్ సం॥ ఆషాఢ శు॥ త్రయోదశి సా॥ 4 27 మృగశిర రా॥ 8 30 రా॥ 8-10 మొ॥ 4-48 వరకు (శ్రీలివాహన శకము: 1884) 28-7-1962 శనివారము

"వేద శాస్త్రార్థ మారసి వేదితవ్య మెఱుఁగు వారలు వేదజ్ఞులిట్లు గాని వారు వేద పాఠకులు నిర్వంబు నరయ వేద నిరినిమ్మితము సూవె విప్రవర్య."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

28 జులై 1962

శనివారము

పరిపాలనలో అవినీతి

—[ం]—

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి గారు పరిపాలనలో అవినీతిని గూర్చి యీ వారము శాసనసభలో రెండు ముఖ్యమైన ఉపన్యాసాలు గావించినారు. మొదటి ఉపన్యాసములో ప్రభుత్వోద్యోగులలో వ్యాపించియున్న అవినీతి తొలగింపుమ గూర్చియు, రెండవ ఉపన్యాసములో మంత్రులకు, శాసనసభ్యులకు ప్రవర్తనా స్మృతి వర్తింపును గూర్చియు ముఖ్యమంత్రి ఉద్ఘాటించినారు. ఈ రెండు ఉపన్యాసాలలో ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటలలో ఎవరికిని అభిప్రాయభేద ముండజాలదు. అందుచేతనే ప్రతిపక్ష నాయకులు యీ అభిప్రాయాలను హర్షించి యున్నారు, ఉద్ఘాటనలు చేయుటవలన, ఆ ఉద్ఘాటనలను హర్షించుట వలన సమస్యలు పరిష్కారము కాజాలవు. ప్రభుత్వోద్యోగులపైన తీవ్ర విమర్శలు గావించుటవలన ప్రత్యేకముగ ఒరికి పడునది యేమియును లేదు. ఈ నాడు దేశములో వ్యాపించియున్న అవినీతినిగూర్చి తీవ్రముగా ఆలోచించి పరిష్కార మార్గమును నిర్ణయించ వలసియుండును.

దేశములో అవినీతి యేయొక రాష్ట్రానికిమాత్రమే పరిమితమై యుండలేదు. ఈసమస్య అన్ని రాష్ట్రాలలోను గోచరించుచున్నది. అవినీతి కేవలము యేయొక వర్గములో మాత్రమే కనుపించుటలేదు. అన్ని వర్గాలలోను అవినీతి ప్రత్యక్షమగుచున్నది. అందుచేత యీనాడు అవినీతి మన సమాజానికి ఒక చీడపురుగువలె నున్నది. మన ఆర్థిక, సామాజిక వ్యవస్థలను కలుషితము, సంక్షుభితము గావించుచున్న యీ సమస్య తీవ్రాతి తీవ్రముగా నున్నది. ప్రభుత్వోద్యోగులనో, మరి యెవ్వరినో కఠినముగా విమర్శించుట వలన కాగల కార్యమేమి యును లేదు. వ్యాపారరంగములోను, పారిశ్రామిక రంగములోను మరియు అనేక యితర రంగాలలోను యీ అవినీతి కనుపించుచున్నదని మనము గుర్తించవలసి యున్నది. దేశములో యీ విషయమున తీవ్రమైన అసంతృప్తి వ్యాపించి యున్నదను విషయమునుగూడ మనము గమనించవలసి యుండును.

గడచిన పదునైదు సంవత్సరాలలో యీ అవినీతి పెచ్చుపెరిగినది. బ్లాక్ మార్కెట్ విస్తృతి అందరికి తెలిసియే యున్నది. ఈ విజృంభణకు ప్రజలు అనేక కారణాలు చెప్పుచున్నారు. పరిమిట్ల అవకతవకలు అందరికితెలిసియేయున్నవి. మద్యనిషేధ ఫలితముగ ఉత్పన్నమైన సమస్యలు అందరికి విదితమే. బాధ్యతగల వారి యిండ్లలో దొంగసారా బట్టీలను గూర్చి దేశములో యెన్నో వదంతులు వ్యాపించియున్నవి, ఎగుమతులు గావించు సందర్భములో చూపించు మచ్చువొకటి పంపించు సరుకు మరొకటిగా నుండిన నిదర్శనాలను గూర్చి యెన్నియో కథలు విన్నాము, బంధుప్రీతిపాతము, తమవారివి అర్హులైనను కాకపోయినను కీలక స్థానాలలో పెట్టుకొని వివిధ వ్యవస్థల పై గుత్తాధికారమును చలాయించు కుటిల ప్రయత్నములు, సరియైనవారిని బాధ్యతగల స్థానాలకు రానీయకుండచేయు కుట్రలు, పన్నాగాలు మొదలైనవి యీనాడు మనదేశములో అన్ని రంగాలయందు ప్రబలి ప్రజలకు ఆందోళన కలిగించుచున్నవను సత్యము అందరికిని తెలిసియున్నది. ఇందుకు నిదర్శనాలైన సంఘటనలను ప్రత్యేకముగా పేర్కొనవలసిన అవసరములేదు. ఈ సమస్యలనన్నింటినిమనము అవినీతిని గూర్చి ప్రస్తావించినప్పుడు దృష్టిలో నుంచుకొని అనుసరించవలసిన విధానాలను నిర్ణయించవలసి యుండును.

మనదేశములో ప్రజాహిత జీవనమును నిర్మలము గావించవలసిన అవశ్యకత నేడెంతయో కలదు. నీతి, నిజాయతీ గలవారికి బాధ్యతగల స్థానాలలో ప్రవేశము లేనంతవరకు ప్రజాహిత జీవనము నిర్మలముకాజాలదు. దీని ఫలితము పరిపాలనమీద గూడ పడక తప్పదు. పూర్వము యేవిధమైన ఆదాయములేని వారు గడచిన కొన్ని సంవత్సరాలలో యే వృత్తిని అవలంబించక పోయినప్పటికిని లక్షల నార్జించిన నిదర్శనాలు కలవని ప్రజలలో నొక అభిప్రాయము వ్యాపించి యున్నది. ఇటువంటి పరిస్థితివలన మన ఆర్థిక, సామాజిక వ్యవస్థలోని అన్ని రంగాలపైన దుష్ట ప్రభావము పడుటలో ఆశ్చర్య మేమియును లేదు. అధికారులకు అనధికారులు ఆదర్శముగా నుండవలెనను అభిప్రాయముతో మేము పూర్తిగా యేకీభవించుచున్నాము. ఇందుకొరకు మన ప్రజాహిత జీవనమును కల్మష రహితముగా రూపొందించవలసి యుండును. ఇట్లు రూపొందించవలసిన బాధ్యత కీలక స్థానాలనాక్రమించిన వారిమీద నున్నదని వేరుగా చెప్పవలసిన అవసరము లేదు.

—

భారత దేశంలో బొగ్గు పరిశ్రమాభివృద్ధి

కేంద్రమంత్రి శ్రీ మాలవీయతో రష్యాఉపప్రధాని సెర్గీవ్ చర్చలు

న్యూఢిల్లీ, జులై 27

ఆర్థిక వ్యవహారాల రష్యా ఉపప్రధాని వి.వి. సెర్గీవ్ నిన్న కేంద్రమంత్రులు ఇంధనాల శాఖ మంత్రి శ్రీ కె.డి. మాలవీయను కలిసి గంటసేపు చర్చించారు. ప్రస్తుతం సెర్గీవ్ భారత రాజధానిలో ఉన్నారు.

రష్యా సాంకేతిక సహాయముతో భారతదేశంలో బొగ్గు పరిశ్రమ అభివృద్ధిని గురించి ఇరువురూ చర్చించినట్లు తెలుస్తున్నది.

కాంగో పరిష్కారాని కై సమితికి కొత్తపథకం

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, బెల్జియం దేశాలు కలిసి రూపొందిస్తున్నవట

లండన్, జులై 27

కాంగో సమస్యా పరిష్కారాన్ని ఉద్దేశిస్తూ అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, బెల్జియంలు ఒక పథకం తయారు చేస్తున్నాయి.

ఐక్యరాజ్య సమితి కాంగో సమస్యను సరిగా నిర్వహించ గలిగేందుకు సాయపడే నిమిత్తం తయారు చేయబడుతున్న యీ పథకాన్ని మరికొన్ని రోజులలోనే సమితికి అందజేస్తారని అనుకుంటున్నారు.

వాషింగ్‌టన్‌లో రాయబారుల స్థాయిలో యీ సందర్భంగా నాలుగు రాజ్యాలూ జీవ్రసంప్రదింపులు సాగిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్నత కార్యదర్శిగిరి అధికారాలకు లోబడే యీ పథకాన్ని అమలు పరిచేందుకు వీలుందనీ మరో భద్రతా సంఘ సమావేశం ఏర్పాటు చేయ నవసరం ఉండదనీ కూడా తెలుస్తున్నది.

ఈ పథకం సమితికి ఆమోదయోగ్యంగా ఉంటే ఆ తర్వాత దాన్ని కాంగో ప్రధాని సిరిల్ ఆడౌలాకు, కటాంగా అధ్యక్షుడు మోసే షోంబేకు పరిశీలనకు పంపుతారట.

—

పాత్యగంధాలు సమర్పించుకొనే గడువు తేదీ పొడిగింపు

న్యూఢిల్లీ, జులై 27

ప్రచురణకర్తలు పాత్యగంధాలను అందచేసే నిమిత్తం పెట్టిన ఆఖరుగడువు తేదీని కేంద్ర సెకండరీ విద్యాబోర్డు 1962, జులై 31వ తేదీనుంచి 1962 అక్టోబర్ 15వ తేదీవరకు పొడిగించింది.

—

పరిశ్రమల్లో నష్టమయ్యే పనిరోజుల సంఖ్య తగ్గుదల

కేంద్ర శ్రమపాలిక సంఘం సమావేశములో శ్రీ నందా ప్రసంగం

న్యూఢిల్లీ, జులై 27

కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వశాఖకు చెందిన శ్రమపాలిక అమలు, మదింపు సంఘం మొన్న యిక్కడ సమావేశమై శ్రమ శిక్షణ నియమావళి అమలునుగురించి సమీక్ష జరిపింది. నష్టమయ్యే పనిరోజుల సంఖ్య క్రమేణా తగ్గుతోందనీ, యీ నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత పారిశ్రామిక రంగంలో శాంతి మెరుగుగా వుందనీ ఈ సంఘం గుర్తించింది. 1958లో 78 లక్షల పురుషుల పనిరోజులు నష్టమయితే, 1961లో 42 లక్షల పురుషుల పనిరోజులు మాత్రమే నష్టమయ్యాయని కార్మికశాఖ అంచనానుబట్టి తెలుస్తోంది.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన, పరిశ్రమల శాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రసంగిస్తూ, నష్టమయ్యే పనిరోజులసంఖ్యను తగ్గించడంలోనూ, పారిశ్రామిక రంగంలో వాతావరణాన్ని మెరుగుపరచడంలోనూ క్రమశిక్షణ నియమావళి తోడ్పడిందనీ, అయితే, యిందువల్ల సంపూర్ణ ఫలితం లభించలేదనీ అన్నారు.

క్రమశిక్షణ నియమావళిని అమలు జరపడంలో అన్ని పక్షాల వారూ మరింత శ్రద్ధవహిస్తే, యింకకంటే మంచిఫలితాలు లభిస్తాయనీ, నష్టమయ్యే పనిరోజుల సంఖ్య యిప్పటి సంఖ్యలో బాదాపు సగానికి తగ్గుతుందనీ శ్రీ నందా అన్నారు.

యజమానులు తమతో కొన్నిసార్లు తీర్పుకపోవడంవల్ల ప్రత్యక్షచర్యకు ఉపక్రమించవలసి వచ్చినప్పుడు కార్మికులు సమ్మెచేసేముందు రాష్ట్ర కార్మిక మంత్రికి ఆ విషయం తెలియజేయాలని తాను సూచించాననీ, అట్టి విషయాలను తక్షణమే పరిశీలించి, సమ్మె నివారణకు తగుచర్యలు తీసుకోవలసిందని రాష్ట్రాల కార్మిక శాఖా మంత్రులను తాను కోరాననీ కూడా శ్రీ నందా తెలియజేశారు. ఈ విషయములో యజమానుల సహకారాన్ని కూడా తాను అభ్యర్థించానని శ్రీ నందా వెల్లడించారు. ఈ పద్ధతిని అనుసరించడంవల్ల కార్మికులకుకూడా మంచిదేఅనీ, వారికిజీతం నష్టంవుండదనీ ఆయన అన్నారు. అందువల్ల ఉత్పత్తి కుంటుపడదనీ, ఫలితంగా అది జాతీయ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలుచేయగలదనీ శ్రీ నందా వివరించారు.

"సమ్మెచేయడం వల్ల సాధించగల ఫలితాలను, సమ్మె చేయకుండానే సాధించవలసి వుంద"ని శ్రీ నందా ఉద్బోధించారు.

న్యాయశాస్త్ర పదకోశం తయారీ

కమిషన్ తొలిసమావేశం

న్యూఢిల్లీ జులై 27

అధికార భాషా (శాసన నిర్మాణ) కమిషన్ తొలి సమావేశం 28వ తేదీన యిక్కడ జరిగింది. కమిషన్ అధ్యక్షుడూ, అస్సాం హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి అయిన శ్రీ సి. వి. సిన్హా యీ సమావేశానికి అధ్యక్షత వహించారు. దేశభాషలన్నింటిలోనూ న్యాయశాస్త్ర పరిభాషను రూపొందించి చట్టాలన్నింటినీ హిందీలోకి అనుసరింప చేయడానికి 18 మంది సభ్యులతో ఈ కమిషన్ నెలకొల్పబడింది.

ఈ కమిషన్ కార్యకలాపాలను అధ్యక్షుడు వివరిస్తూ కేంద్ర శాసనాలన్నీ హిందీతో బాటు యితర భారతీయ భాషలన్నింటిలోకి అనువదించాలనీ అందువల్ల ఆ రెండు పనులు ఒకదానినొకటి ఆరగాలనీ చెప్పారు. ఈకృషిలో హిందీలోకివచ్చివేసిన ఆంగ్ల పదాలను వుంచివేయడం, దేశభాషలన్నింటికీ సమానపదమై వుండే హిందీ పదాలను విసర్జించడం, సులభమయిన హిందీ, తదితర భాషా పదాలుంచే కఠినమైన సంస్కృత పదాలను వదలివేయడం ఈకమిషన్ పాటించే సూత్రాలన్నారు.

ఈ విషయంలో కేంద్ర మంత్రి మండలి చేసిననిఫార్సు ప్రస్తుతం విశేషంగా వాడుకలో వుంటూ వ్యాయ స్థానాలలో వాడుక చేస్తూన్న ఇంగ్లీషు, లేక పర్షియన్ పదాలను వీలైనంతవరకూ కొత్త న్యాయ శాస్త్ర పద కోశాలలో యథాతథంగా వుంచాలి.

బ్రిటిషువారి హయాంలో చేసిన శాసన అనువాదాలు యిందుకు చాలవుపయోగపడతాయనీ ఆ అనువాదాలలో ఆంగ్ల పదాలకు వాడుక చేసిన ప్రాంతీయ పదాలు యిప్పటికీ వాడుకలో వున్నాయనీ, వీలైనంతవరకూ వాటిని అల్లాగే వుంచడం మంచిదనీ ఈ పదకోశం తయారికి రాష్ట్ర ప్రభుత్వాల నుంచీ, సంస్థలనుంచి సాధ్యమైనంతగి పేరకించబడినదనీ, వాటి వినియోగానికి ఒక పరిశోధన విభాగము త్వరలో నెలకొల్పబడుతుందని కూడ శ్రీ సిన్హా చెప్పారు.

—

కవిఒకసంస్థలాంటివాడు

కేవలం వ్యక్తి కాదని గార్లపాటి షష్టిపూర్తి ఉత్సవంలో శ్రీ పి.వి. అభిభాషణ

వరంగల్, జులై 27

కవి కేవలం ఒక వ్యక్తి కాడు, ఒక సంస్థలాంటివాడు. ప్రస్తుతం మనమధ్య యున్న కవి ప్రతిభను సమాజ సంక్షేమానికి, తెలుగు సాహిత్య ఉన్నతికి వినియోగించుకొనుటే గౌరవించుట కేశ్రేష్ఠ మార్గమని గత ఆదివారం శ్రీ గార్లపాటి రాఘవరెడ్డి షష్టిపూర్తి ఉత్సవాల కధ్యక్షత వహించిన సమాచార మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సూచించారు.

గార్లపాటి రాఘవరెడ్డి సూక్ష్మజ్ఞానము యీ తరానికి అందుబాటులో లేనిదని, చాలా ఉన్నతమయినదని శ్రీ పి. వి. నరసింహారావు ప్రస్తుతించారు.

ప్రముఖ తెలుగు సాహిత్యవేత్త శ్రీ రాఘవరెడ్డి తెలంగాణలో తెలుగు కవితోద్యమాన్ని ప్రారంభించిఅందుకు మిక్కిలికృషిచేశారని, తెలంగాణలోని పెక్కుమంది తెలుగు కవులకు ఆయన గురుతుల్యులని, వయోవృద్ధులయిన రెడ్డిగారుఅభిప్రాయాలలోఅధునాతనులని, యీయుగ కవనాలలో ఆయన రచనతెన్నోపున్నాయని శ్రీనరసింహారావు అన్నారు.

శ్రీ రాఘవరెడ్డి ప్రచారాన్నపేక్షించువారు కారని, ఆయన రచనలు ప్రస్తుత సాహిత్యరీతులకతీతమయినవి కావని. నవయుగ సాహితీరంగములో ఆయన చేసిన రచనలు కొన్ని ప్రముఖ పాశ్చాత్య రచనలతో తులతూగుతాయని, కొన్ని సందర్భాలలో వాటికన్నా మిన్నయేనని శ్రీ పి. వి. తెలిపారు.

మారుచున్న పరిస్థితుల కనుగుణముగా రచనలు సాగించాలని శ్రీ పి. వి. నరసింహారావు రెడ్డిగారినికోరారు.

—

క్రమశిక్షణ నియమావళిని పాటించని సందర్భాలను గురించి యీ సంఘం చర్చజరిపి, తీసుకోవలసిన చర్యలను పరిశీలించింది.

రాష్ట్ర ప్రణాళిక సలహా సంఘం

పునర్నిర్మింపబడిన తర్వాత ఉన్న సభ్యులు

హైదరాబాద్, జులై 27

రాష్ట్ర ప్రణాళిక సలహాసంఘాన్ని పునర్నిర్మించి తిరిగి యేర్పాటు చేసింది. ఈ సలహా సంఘానికి ముఖ్యమంత్రి అధ్యక్షులుగాను, ప్రణాళికల మంత్రి ఉపాధ్యక్షులుగాను ఉంటారు.

1. మంత్రివర్గ సభ్యులందరూ 2, డా॥ కె.యల్. రావు ఎం.పి., 3. శ్రీ బకర్ అలీ మిర్జా ఎం.పి., 4, శ్రీమతి యశోదా రెడ్డి ఎం.పి., 5. శ్రీమతి వి. విమలాదేవి ఎం.పి., 6. శ్రీ అర్. నారాయణ రెడ్డి ఎం.పి., 7. శ్రీ జి.అచ్చన్న ఎం.ఎల్.ఏ., 8. శ్రీ టి. విశ్వనాథం ఎం.ఎల్.ఏ, 9 శ్రీ ఎస్.పి.పి. పట్టాభి రామారావు ఎం.ఎల్.ఏ., 10. శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ఎం.ఎల్.సి 11. శ్రీ పి. సుందరయ్య ఎం.ఎల్.ఏ., 12. శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ఎం.ఎల్.ఏ., 13. శ్రీ చెంచు రామనాయుడుఎం.ఎల్.ఏ, 14. శ్రీ పి. రాజగోపాలరావు నాయుడు ఎం.ఎల్.ఏ., 15. శ్రీ టి. నరసింహారెడ్డి ఎం.ఎల్.ఏ, 16. శ్రీ టి. నాగిరెడ్డి ఎం.ఎల్.ఏ, 17. శ్రీ కె. టి. బుల రెడ్డి ఎం.ఎల్.ఏ., 18. శ్రీ మతి కుమందిని దేవి ఎం.ఎల్.ఏ. 19. శ్రీ మఖుద్దూం మొహిద్దీన్ ఎం.ఎల్.సి. 20. శ్రీ ఎం. బాగారెడ్డి ఎం.ఎల్.ఏ. 21, శ్రీ జి. రాజారాం ఎం.ఎల్.ఏ. 22. శ్రీ సంజీవరెడ్డి ఎం.ఎల్.ఏ. 23. శ్రీ కె. వి. నారాయణ రెడ్డి ఎం.ఎల్.ఏ. 24. శ్రీ మహమ్మద్ కమాలుద్దీన్ ఎం.ఎల్.ఏ. 25. శ్రీ సిద్దారెడ్డి ఎం.ఎల్.సి. 26. శ్రీ ఎ. వాసుదేవరావు ఎం.ఎల్.ఏ. 27. శ్రీ జయచంద్ డి.లోహిడీ, వాణిజ్యమండలి శ్రీ వి. రామకృష్ణ కె.సి.పి. లిమిటెడ్ మద్రాసు, 29. శ్రీ పన్నాలాల్ బన్సీలాల్ పిట్టీఅండ్ కంపెనీ, హైదరాబాద్, 30. శ్రీ కె. అచ్యుతరెడ్డి అధ్యక్షుడు హైదరాబాదు ఎగ్జిక్యూటివ్ సహకార బ్యాంకు, 31. శ్రీ దిల్దార్ హుసేన్ నీటిపారుదల విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ సలహాదారు, హైదరాబాదు, 32. శ్రీమతి ఎ. శ్యామలాదేవి సాంఘిక సంక్షేమ మండలి, 33. శ్రీ కె. రఘోత్తమరెడ్డి రైతుసంఘం 34. శ్రీ కె. బసవరాజు, చేనేత సహకార సంఘాధ్యక్షుడు, విజయవాడ, 35. శ్రీ చంద్రశేఖర రెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షులు, బెల్లూరు. 36. శ్రీ కె. రామకృష్ణారెడ్డి, పంచాయతీ సమితి అధ్యక్షుడు, నుంగోడు, నల్గొండ జిల్లా. 37. శ్రీ మహ్మద్ రహంతుల్లా ఛైర్మన్, కడప పురపాలక సంఘం, 38. శ్రీ ఎస్. వెంకట్రావు, దుగ్గిరాల పంచాయతీ అధ్యక్షులు. 39. శ్రీమతి వి. నరోజినీదేవి, సికింద్రాబాదు. 40. శ్రీ ఎం. రామినీడు, 41. డాక్టర్ డి.ఎస్. రెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు, హైదరాబాదు. 42. శ్రీ గోవిందరాజులు నాయుడు, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు; తిరుపతి. 43. ప్రభుత్వప్రధాన కార్యదర్శి 44. ప్రణాళిక, స్థానిక పరిపాలనాశాఖ కార్యదర్శి, (సభ్యుడు - కార్యదర్శి).

ఈ సలహా సంఘం జులై 10 వ తేదీనుంచి రెండేళ్ళపాటు పనిచేస్తుంది.

—

నాందేడువద్ద గుడ్సు రైలు బోల్తా

సరాసరి రాకపోకలకు అంతరాయం

హైదరాబాద్, జులై 27

మన్మాడు-సికింద్రాబాద్ మీటర్ గేజి లైనుమీదగల లింగాగాన్-నాందేడ్ స్టేషన్ల మధ్య ఈ ఉదయం ఒకగుడ్సు రైలుకుచెందిన 31 వాగెనులు పట్టాలు తప్పాయి. అందులో 28 వాగెన్‌లు తలక్రిందులైనాయి. ఈప్రమాదంలో ఎవరూగాయపడలేదు.

ఈప్రమాదం వలన సరాసరి రైళ్ళ రాకపోకలు నిలిచి పోయాయి. బహుశా మరోరోజు, లేదా రోజున్నర వరకూ లైను బాగుకాదని తెలుస్తున్నది.

దర్యాప్తు జరుగుతున్నది.

.....

దివ్యజీవన సంఘ గ్రంథాలయం

సికింద్రాబాదు, జులై 27

న్యూ భోయిగూడలోని శ్రీ టి. బి. వెంకటస్వామి యింటి ఆవరణలో గత యేప్రిల్ 24 న నెలకొల్పబడ్డ దివ్యజీవన సంఘ గ్రంథాలయము కార్యాలయం న్యూ భోయ్‌గూడాలోని మల్లీలోకి యీ నెల 15 న తరలించబడినది. ఈ సందర్భంలో గ్రంథాలయమందు జరిగిన సభకు హాజరైన సభ్యులకు అతిథులకు సంస్థ అధ్యక్షులు శ్రీ పి. వి. నరసింహారావు స్వాగతం చెప్పి గ్రంథాలయ అభివృద్ధికి జరిగే కృషికి దోహదము చేయవలసిందని విజ్ఞప్తిచేశారు. శ్రీ పోతుకూచి సాంబశివరావు సభకు అధ్యక్షతవహించారు. గ్రంథాలయం కార్యదర్శి శ్రీ టి. బి. వెంకటస్వామి వందన సమర్పణ చేశారు. సభకు ముందు పిల్లలకు మిఠాయి పంచబడినది.

అమెరికా అంతరిక్ష ప్రయోగాల్లో రెండవప్రయోగంగా పాల్గొన్న ఎం. స్కాట్ కార్పెంటర్

అల్జీరియా వర్గాలమధ్య రాజీకి ఫెర్స్ ప్రయత్నం

త్వరలో ఓరాన్‌లో చర్చలు సాధ్యమట

ఓరాన్, జులై 27

అల్జీరియా తాత్కాలిక కార్యనిర్వాహక మండలిఅధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ ఫెర్స్ త్వరలోనే ఇక్కడికివచ్చి తిరుగుబాటు వర్గవాయకుడు ఉప ప్రధాని బెన్ బెల్లాతో చర్చలు జరుపుతాడని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది. బెల్లా వర్గంహామీఏర్పాటు చేసిన రాజకీయ మండలివారితో కూడా ఫెర్స్ సంప్రదించగలడట.

అల్జీరియాలో ఇప్పుడు బెన్ బెల్లా వర్గానికి బెన్ ఖెద్దా వర్గానికి మధ్య ఏర్పడిన తీవ్ర వైరుధ్యాన్ని పరిష్కరించే ప్రయత్నాల్లో యిదొక భాగమని తెలుస్తున్నది

ఈ చర్చల అనంతరం ఫెర్స్ బెన్ బెల్లా వర్గీయుల్ని, బెన్ ఖెద్దావర్గీయుల్ని కలిపి మరోఅల్జీరియానగరం బ్లిడాలో సమావేశం ఏర్పాటు చేయవచ్చునని కూడా అనుకుంటున్నారు.

.....

మధ్యప్రదేశ్‌లో పన్నుల వ్యతిరేకోద్యమం

మరి రెండుపండల మంది అరెస్టు

భోపాల్, జులై 27

మధ్యప్రదేశ్ అసెంబ్లీ సమీపాన పన్నుల వ్యతిరేకోద్యమం సందర్భంగా యీవేళ 203 మంది కమ్యూనిస్టులు 12 మంది ప్రజాసోషలిస్టులు అరెస్టయ్యారు. నిషేధాజ్ఞల్ని ఉల్లంఘించారు అసెంబ్లీ భవనంలోకి చొచ్చుకుపోలోతుండగా పోలీసులు వారిని నిరోధించి అరెస్టుచేశారు.

నీతంతా ప్రభుత్వం కొత్తపన్నుల ప్రతిపాదనల్ని ఉపసంహరించుకోవాలని నినాదాలు చేశారు. మధ్యప్రదేశ్‌లో బుధవారంనాడు యీ పన్నుల వ్యతిరేకోద్యమం ప్రారంభించబడింది. మొదటిరోజున ఇద్దరు, రెండోరోజు ముగ్గురు, నేడు నల్గురు పి. ఎస్, శాసనసభ్యులు యీ ఉద్యమములో అరెస్టు కావించబడ్డారు. ఇప్పటివరకు ఒక ఎం.ఎల్.ఏ.తోపాటు 412 మంది కమ్యూనిస్టులుకూడా అరెస్టయ్యారు.

కమ్యూనిస్టులు జులై 16 నవేళ ఉద్యమం ప్రారంభించి ఉన్నారు.

—

ఖాయ్ సత్యదేవ్ విద్యాలంకార్‌కు సన్మానం

హైద్రాబాద్, జులై 27

శ్రీఖాయ్ సత్యదేవ్ విద్యాలంకార్ (సంపాదకులు)కు గతశనివారం నాడు సాయంత్రము హైదరాబాదు హిందీ భవన్‌లో పండిత వినాయకరావు విద్యాలంకార్ అధ్యక్షతన జరిగిన సభలో స్థానిక హిందీ ప్రచార సభ తరపున సన్మానం జరిగింది. హిందీ ప్రచారసభ సంయుక్త కార్యదర్శి డా. రాజ్‌కిశోర్ పాండే శ్రీసత్యదేవ్‌కు స్వాగతం చెప్పారు. శ్రీ మదన్ మోహన్ విద్యాసాగర్ శ్రీసత్యదేవ్‌ను సభికులకు పరిచయంచేస్తూ ఆయన పత్రికా సంపాదకులుగాను రాజకీయ వాదిగాను సాంఘిక కార్యకర్తగాను చేసిన సేవను ప్రస్తుతించారు. సన్మాన సభ సందర్భములో జరిగిన సాహిత్యగోష్ఠిలో స్థానిక కవులు ప్రత్యేకాభిమానులు శ్రీ ప్రదీప్ కూడా పాల్గొన్నారు. పండిత వినాయకరావు విద్యాలంకార్ హాస్యరస పూరితమైన కల్పిత కథ చెప్పటంతో కార్యక్రమం ముగిసింది.

గీతా సారాంశమే భారత సంస్కృతి

డా. అచ్యుతకుమార్ ఉద్బోధ

హైదరాబాద్, జులై 27

భగవద్గీత సారాంశము మన సంస్కృతికి ప్రతిబింబముగా వుండటమే కాక అది ఈశ్వరోపాసనకు బలవత్తరమయిన సాధనవస్తువని డా. అచ్యుతకుమార్ యీనెల 17న శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో జరిగిన సదస్సులో పేర్కొన్నారు.

మానవుడు జీవితంలో యెదుర్కొనే వివిధ సమస్యలను వివరిస్తూ గీతలోని వ్యాఖ్యానాలమంచి ప్రపంచ సమస్యలను అవగతం చేసుకోవచ్చునన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారాయన. వ్యక్తి తనజీవితాన్ని ఒడుదుడుకులు లేకుండా సాఫీగా గడిపేందుకు మనసా వాచా కర్మణా (త్రికరణ శుద్ధిగా) గీతా ప్రవచనాలమలత్యంగా పెట్టుకోవటమే తరణోపాయమని డా. కుమార్ ఉద్బోధించారు.

శ్రీ బోయి భీమన్న యీ సందర్భంలో ప్రసంగిస్తూ సత్యాన్వేషకులయిన మన పూర్వులకు నివాళులర్పించారు. ప్రతివ్యక్తి గీత పరమార్థాన్ని లర్థం చేసుకొని ఉదాత్త జీవితాన్ని గడిపేందుకయి ప్రయత్నించాలని ఆయన సూచించారు. సాహిత్య అకాడమీ సభ్యులు శ్రీ జటావల్లభుల పురుషోత్తం మాట్లాడుతూ ప్రపంచంలో [illegible] భగవద్గీత [illegible] జరామరణాలు [illegible] సాధించుటకు [illegible]దం చేస్తా[illegible] గారంభంలో [illegible] శివరావు [illeg

ఒక ఆదర్శమయిన కానుక...!

B/C/94/A/ TEL

...ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో ఒక సేవింగ్స్ బ్యాంక్ ఎకౌంటుండు, తన స్వంత పాస్ బుక్ ఒకటి కలిగి యుండుట!

.... ధనరూపమయిన తన బహుమతులను, ధనరూపమయిన తన కానుకలను, అభిమాన తన ఎర్కౌంటులో జమ కట్టునను-తన పర్సులో సొమ్ముల మొత్తములు పెరుగు చుండుట గమనించి అతడెంత సంతోషము, గర్వముతు పొందును!

ప్రత్యేక సౌకర్యము

సంవత్సరమునకు మీకు 100 చెక్కులు:

ఎట్లుండు నావలసిన అప్పుడు, ఎంత పొమ్మనయిన ముందుగా నోటీసీయనక్కర లేకుండగనే తీసికొన వచ్చును—

మరి... మీరు పంత యుంచిన ధనమునకు సంవత్సరమునకు, 3% వడ్డీ వచ్చుచుండగా:

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

టి. డి. కన్సారా, జనరల్ మేనేజర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సమాచార, పౌర సంబంధముల శాఖ, హైదరాబాదు

హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌరసంబంధములశాఖ కార్యాలయంలో రెండు ప్రూఫ్ రీడర్ ఉద్యోగాల (ఒకటి ఇంగ్లీషు, ఒకటి తెలుగు) కొరకు దరఖాస్తులు కోరబడుతున్నవి. 1962 ఆగస్టు 18వ తేదీవరకు దరఖాస్తులు స్వీకరించబడుతాయి.

1. ప్రూఫ్ రీడర్లు (ఒకటి ఇంగ్లీషు, ఒకటి తెలుగు)

(అ) విద్యార్హతలు:- పరిగణింపబడిన సదైనా విశ్వవిద్యాలయము యొక్క డిగ్రీ యూనివర్సిటీ పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి.

(ఆ) అనుభవం:- ప్రూఫ్ రీడింగ్‌లో అనుభవం పొంది ఉండాలి.

(ఇ) వయస్సు:- 1962 జులై మొదటి తేదీకి 30 సంవత్సరాల లోపు ఉండాలి.

(ఈ) జీతపు స్కేలు:- రూ. 80-4-100-5-150. మామూలు భత్యాలు అదనము.

2. దరఖాస్తును పాదా కాగితంపై వ్రాస్తూ దిగువ వివరాలు పేర్కొనాలి:-

(అ) దరఖాస్తు చేసిన ఉద్యోగం పేరు (ఇంగ్లీషు ప్రూఫ్ రీడర్ ఉద్యోగానికా లేక తెలుగు ప్రూఫ్ రీడర్ ఉద్యోగానికా):-

(ఆ) దరఖాస్తుదారు పూర్తి పేరు (విడి అక్షరాలలో):

(ఇ) తండ్రి పేరు:

(ఈ) ప్రస్తుత చిరునామా:

(ఉ) శాశ్వత చిరునామా:

(ఊ) వయస్సు, జన్మించిన తేది:

(ఋ) కులం, వర్గం:

(ఋ) విద్యార్హతలకు సంబంధించిన వివరాలు:

(ఌ) లోగడ నిర్వహించిన, ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉద్యోగానికి సంబంధించిన వివరాలు అంటే యజమానిపేరు, ఉద్యోగ కాలం, ప్రతి ఉద్యోగంలోనూ పొందిన వేతనం, ఉద్యోగ హోదా, పనిస్వభావం:

(ౡ) వయస్సు, విద్యార్హతలు, అనుభవం మొదలైన వాటిని ధృవపరుచు పత్రాలను హైదరాబాదు లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌరసంబంధముల శాఖ డైరెక్టరుకు పంపించాలి. ప్రస్తుతం ఉద్యోగాలలో ఉన్న అభ్యర్థులు తమ తమ కార్యాలయాధిపతుల ద్వారా దరఖాస్తులు పంపించాలి.

3. వెనుకబడిన తరగతులు, నిమ్నజాతులు, నిమ్న తెగల అభ్యర్థుల విషయంలోనూ, తెలంగాణా ప్రాంతానికి చెందిన ముల్కీ అభ్యర్థుల విషయంలోనూ వయఃపరిమితులు మరో అయిదు సంవత్సరాల వరకు సడలించబడుతాయి.

4. ఇంగ్లీషు, తెలుగు ప్రూఫ్‌రీడర్ ఉద్యోగాలలలో దేనికి దరఖాస్తు పెట్టుకుంటున్నదీ అభ్యర్థి స్పష్టంగా పేర్కొనాలి. ఒకవేళ అభ్యర్థి రెండు ఉద్యోగాలకూ దరఖాస్తు చేయదలిస్తే రెండు దరఖాస్తులను విడివిడిగా పంపించాలి.

5. అభ్యర్థులు, పిలిచినప్పుడు స్వంతఖర్చుతో ఇంటర్వ్యూకు హాజరు కావలసి ఉంటుంది. ఎన్నిక చేయబడిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా తమఖర్చుతోనే యీ కార్యాలయంలో పనిలో ప్రవేశించవలసి ఉంటుంది.

నరేంద్ర లూథర్, ఐ. ఏ. ఎస్.,
డైరెక్టరు,
సమాచార, పౌర సంబంధములశాఖ,
హైదరాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి

మహత్తర పంచరంగుల చిత్రం

రాజేశ్వర్ టాకీస్ - సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

దేవీ ఫిల్మ్స్ వారి:

మురిపించే మువ్వలు

తారాగణం: సావిత్రి, జెమినీగణేశన్.



హైదరాబాదు-ఎ

జులై 29 ఆదివారం

406.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని: 6-45 కార్యక్రమ వివరణ, 7-00 తెలుగు వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి, 7-45 ఎస్. బి. దేశ్ పాండే: ఖయాల్, 8-00 హిందీ వార్తలు, 8-15 హిందీ వార్తలు, 8-30 ఇండియన్ మార్స్‌ట్యూన్స్, 8-35 సుప్రసిద్ధ సంగీతము, 8-45 పిల్లలకు పాటలు, 9-00 బిచ్చోంకేలియే, 9-30 ఓలేటి వెంకటేశ్వర్లు, 10-00 సిద్ధేశ్వరీదేవి: హిందూస్థానీ గాత్రం, 11-00 ప్రసారసమాప్తి.

మ: 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, స్త్రీల కార్యక్రమము, 1-50 తెలుగు వార్తలు, 2-00 ప్రాదేశిక్ సుగంధసంగీత్ 2-10 ఉర్దూ వార్తలు, 2-30 బాల వినోదం, పిల్లల కార్యక్రమము, 3-00 జీవితము నాటిక, (భగవతీ చరణ్ వర్మ, హిందీ మాతృకకు తెలుగు) 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 5-00 స్థానిక వార్తాకథనలు, 5-05 ప్రాంతీయ వార్తలు, 5-15 నగరవాణి, యెంకితో తీర్థానికి సంగీత రూపకము, 7-00 తెలుగు వార్తలు, 7-15 మెహఫిల్ - ఇ - షేర్: స్వీయకవిత (ఉర్దూ), 7-30 వాద్య బృందము, 8-00 చిత్రసీమ, 8-30 ఆంధ్రోనీ మాత్యూస్: వయొలిన్, 8-45 ఎస్. బి. దేశ్ పాండే: ఖయాల్, 9-00 ఆంధ్రవార్తలు, 9-15 ఉర్దూ వార్తలు, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 అమీర్ హుసేన్ ఖాన్: తబ్లా, 10-00 ఎస్. బి. దేశ్ పాండే: ఖయాల్, 1-30 వాతావరణ సూచన, వార్తాప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-30 కె. చంద్రమౌళి, పి. కుప్పుస్వామి: వయొలిన్, వి. ఎస్. లక్ష్మీబాయమ్మ, మృదంగం, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతము, 2-20 హైదరాబాద్ ఎ వలె, 4-00 వాతావరణ సూచన, వార్తాప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 రాగలక్షణం: వాగధీశ్వరి, ఉదాహరణాత్మక ప్రసంగం, విజయమారి వరదరాజ అయ్యంగార్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, వార్తాప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం. 6-35 భక్తి రంజని, 6-55 ప్రసార తరంగిణి, 7-00 తెలుగు వార్తలు, 7-15 సంగీత శిక్షణ: 7-30 అమరవాణి, సంస్కృత కార్యక్రమం, రామాయణ సౌందర్యమ్ ఉదాహరణాత్మక ప్రసంగము, కె. పురుషోత్తం, 7-45 త్యాగరాజకృతి సమామ్నాయం బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి, 8-00 అం-వా. 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి పిల్లల కార్యక్రమము: 9-00 ప్రసార సమాప్తి

మ: 12-30 శృంగారం శేషాచార్యులు: వీణ, 1-00 లేగంఅక్తార్: తుమ్రీ, ఘజల్ 1-30 లలిత సంగీతం: టి. పూర్ణచంద్రరావు, 1-50 తెలుగు వార్తలు, 2-00 వాతావరణ సూచన, వార్తాప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తాకథనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము. ఆదర్శ పంచాయతీ - మోటూరు డాక్యుమెంటరీ రూపకము, (రాష్ట్ర బహుమతి నొందిన గ్రామ పంచాయతీ). ప్రకటనలు, వాతావరణము, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, మెట్రిక్ పద్ధతులు - తూనికలు రూపకం, 7-30 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు, 8-00 గ్రామ సంగీతం, 9-00 అం-వా. 9-15 లలిత సంగీతము, టి. పూర్ణచంద్రరావు, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 గానమధు, 10-00 శృంగారం శేషాచార్యులు; వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.



శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణస్థలాన్ని 29 వ తేదీ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ సందర్శించారు.

శ్రీ టి.ఎస్. రామారావు అభినందన సభ

(మా. వి.)

విజయవాడ, జులై 27

శాసన మండలికి ఇటీవల కృష్ణా, గుంటూరుజిల్లాల పట్టభద్రుల నియోజక వర్గం నుంచి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందిన పట్టణ జనసంఘం అధ్యక్షుడు శ్రీ టి. ఎస్. రామారావుగారి గౌరవార్థం ఇటీవల మోడరన్ కేఫ్ మేడమీద ఆతిథేయ సంఘం వారు అల్పాహార విందు చేశారు.

సభకు స్థానిక న్యాయవాది శ్రీ శిష్టువరప్రసాదశాస్త్రి అధ్యక్షతవహించారు.

శ్రీ గుడివాడ రామారావు సదస్యులకు స్వాగతం చెప్పారు.

శ్రీ డి. పిచ్చయ్య మాట్లాడుతూ శాసనమండలిలో శ్రీ రామారావు వర్గిజన సమస్యలకయి నిర్భీతిగా కృషి చేయగలరన్నారు.

జనసంఘ్ నాయకుడు శ్రీ జి. ఎం. బాకూర్ మాట్లాడుతూ శ్రీ రామారావు శాసనమండలిలో మన జాతీయ సంస్కృతి, ధర్మం, నీతి రక్షించడానికి కృషి చేయగలరన్నారు.

శ్రీ రామారావు సమాధానము చెపుతూ ఈ విజయం తనది కాదనీ, తన సహచరు లందరిదిననీ చెప్పారు. పట్టభద్రులకు తమఓటు విషయం పట్టలేదనీ తాను యెక్కువగా వారిని "పోర"వలసి వచ్చినదనీ పైగా 50 ఓట్లు మురిగి పోయాయనీ ఆయన అన్నారు.

తనను గెలిపించిన ఓటర్లు శాసన మండలిలో తన కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు తగిన సూచనలు ఇస్తూ వుండాలని కోరారు.

శ్రీ కాయిల అప్పారావు కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

ప్రభుత్వ భాషగా హిందీ అభివృద్ధి

హిందీ ప్రచారసభలో

శ్రీ రాఘవాచారి ప్రసంగం

నిజామాబాద్, జులై 27

ఈనెల 15 వ తేదీన హిందీప్రచార సభ శాఖాధ్వర్యమున నిజామాబాదు రామమందిర్‌లో హిందీ యోగ్యతా పత్రి ప్రదానము చేస్తూ శాసనమండలి సభ్యులు శ్రీ వి.పి. రాఘవాచారితన ఉపన్యాసంలో రాజ్యాంగములో సూచింపబడినట్లుగా హిందీని ప్రభుత్వ భాషగా అభివృద్ధి పరచుటకు ఎల్లరూ కృషిచేయాలని ఉద్బోధించారు. ఇటీవల విద్యాశాఖచేసిన ప్రతిపాదన ననుసరించి ప్రతిజిల్లాలోను ఒక ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల స్థాపింపబడిన ఈచర్య ప్రాంతీయభాషల అభివృద్ధిని నిరోధించ గలదని పేర్కొన్నారు. ఇంగ్లీషులో గాని హిందీలో గాని ఉన్నతపాఠశాలలు స్థాపింప దలిచిన అట్టిది "ప్రయివేటు సెక్టర్" కు వదలివేయుట విశేషమైన చర్యకాగలదని శ్రీ రాఘవాచారి స్పష్టంచేశారు సభకు హిందీ ప్రచార శాఖాధ్యక్షులు శ్రీ రామచందర్ సింగ్ అధ్యక్షత వహించారు శ్రీ వెంకటప్పయ్య, శ్రీ పండరివాడ్, పంచాల్ శ్రీ శాస్త్రిసభికులవాహ్వానించారు. హిందీ సంస్కృత భాషల పరీక్షలలో ఉత్తీర్ణులయిన 155 గురికి శ్రీ రాఘవాచారి యోగ్యతాపత్రపు దానము గావించి వారిని అభినందించారు. (ప్ర.వి)

మరో విమానంతో ఢీకొనే ప్రమాదం తప్పుకోడంలో 26 గురికి గాయాలు

అంస్టర్‌డాం, జులై 27

పాన్ అమెరికా ఎయిర్ వేస్ బోయింగ్ 707 జెట్ విమానం ఒకటి మరోవిమానంతో ఢీకొనకుండా తప్పుకోడానికి అకస్మాత్తుగా వ్యతిరేకదిక్కును మళ్లించినందున కలిగిన కుదుపువలన 26 గురు ప్రయాణికులు గాయపడినారు.

సహ విద్యవల్ల క్రమశిక్షణ లోపం

కేరళ విద్యాసంఘాల సంఘ నివేదికాంశాలు

త్రివేంద్రం, జులై 27

సాధ్యమయినంత వరకు వయస్సు వస్తున్న పిల్లలకు సహవిద్యను అమలుపర్చరాదని కేరళ విద్యా సంఘాల సంఘం తన నివేదికలో తెలిపింది. సహవిద్య ఉన్న పాఠశాలలో క్రమశిక్షణగాని, విద్యాప్రమాణంగాని సరిగా నిర్వహింపబడడం కష్టమని ఈ నివేదికలో పేర్కొనబడింది.

బాలికల పాఠశాలల్లో మగ ఉపాధ్యాయులుగాని బాలుర పాఠశాలల్లో ఉపాధ్యాయినులు గాని ఉండరాదని కూడా నివేదికలో ఉంది.

సమితిలో రువాండా, బురుండీలు

సభ్యత్వానికి భద్రతాసంఘ ఆమోదం

న్యూయార్క్, జులై 27

ఐక్యరాజ్యసమితిలో సభ్య రాజ్యాలుగా రువాండా, బురుండీలు చేరడానికిగల ప్రతిపాదనను నిన్న భద్రతా సంఘం పరిశీలించింది. ఈ ప్రతిపాదన సెప్టెంబరు 18 వ ప్రారంభమయ్యే సమితి సర్వప్రతినిధిసభలో ఆమోదింపబడిన వెంటనే ఆ దేశాలు సమితిలో 105, 106 వ రాజ్యాలు అవుతాయి.

జులై నెల భద్రతాసంఘం అధ్యక్షుడుగా ఘానాప్రతినిధి నిన్నటి సమావేశానికి అధ్యక్షత వహించాడు. ఘానాప్రతినిధి భద్రతాసంఘాధ్యక్షత వహించడం యిదే మొదటిసారి.

డిసెంబరువరకూ విడుదల కాకున్న ప్రత్యేక తపాలా బిళ్లలు

న్యూఢిల్లీ, జులై 27

ఈ సంవత్సరం ఆగస్టునుండి డిసెంబరువరకు విడుదల చేయబడే ప్రత్యేక తపాలా బిళ్ళల విషయంలో కొన్ని మార్పులు చేయబడ్డాయి.

మద్రాసు హైకోర్టు శతవార్షికోత్సవ సందర్భంగా విడుదల చేయదలిచిన ప్రత్యేక తపాలా బిళ్ళ ఆగస్టు 15 న కాక ఆగస్టు 8 న విడుదలవుతుంది. ఆగస్టు 15 న ప్రఖ్యాత సంఘ సంస్కర్త్రి శ్రీమతి రామాబాయి రానడే గౌరవార్థం తపాలా బిళ్ళ విడుదల చేస్తారు. ఆగస్టు 14 న బొంబాయి హైకోర్టుశతవార్షికోత్సవ తపాలాబిళ్ళనువిడుదలచేయనున్నారు.

అక్టోబరు 1 న డా॥ అనిబిసెంట్ 125 వ వార్షికోత్సవ తపాలా బిళ్ళ విడుదల వచ్చే సంవత్సరానికి వాయిదాపేశారు. నవంబరు 14 న బాలల దినోత్సవ ప్రత్యేక స్టాంపును ముద్రిస్తారు.

డిసెంబరు 8 న 19 వ అంతర్జాతీయ నేత్ర వైద్య కాంగ్రెస్ సభలకుగాను ప్రత్యేక తపాలా బిళ్ళ వేయాలని నిర్ణయించారు. ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త స్వర్గీయ శ్రీ నివాస రామానుజం గౌరవార్థం డిసెంబరు 22 న స్టాంపు విడుదలవుతుంది.

అక్టోబరులోనే నవ్యజీవనవారోత్సవాల సందర్భంగా కూడా ప్రత్యేక తపాలా బిళ్ళ వేయదలిచారు.

ఇవన్నీ 15 న. పైన విలువగలిగి ఉంటాయి.

మందుల జప్తు

హైదరాబాద్, జులై 27

ఈ రాష్ట్రానికి వెలువలగల పదహారు ధర్మాలు తయారుచేసిన మందులు నాణ్యత విషయంలో అమమానము ఏర్పడిన కారణంగా జులై 24వ తేదీన డ్రగ్ కంట్రోలర్ దర్యాప్తుజరిగే వరకు వాటిని స్వాధీనంచేసుకున్నారు. ఈ సంస్థలు ఉత్పత్తిచేసినవివిధ మందుల నమూనాలను వాటినాణ్యతనుగురించి తెలుసుకొనే నిమిత్తం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో పరీక్షిస్తున్నారు.

గణపేశ్వర దేవాలయములు

అధికారమునుండి శ్రీ మండల వెంకటస్వామి తొలగింపు

(మా. వి.)

విజయవాడ, జులై 27

కృష్ణా జిల్లా, దివి తాలూకా గణపేశ్వరం గ్రామములో వెంచేసియున్న శ్రీ గణపేశ్వరస్వామి, శ్రీ సంగమేశ్వరస్వామి దేవాలయములకు 1946 నుండి మేనేజిమెంటు చేస్తున్న శ్రీ మండల వెంకటస్వామిని అధికారమునుండి తొలగిస్తూ కాకినాడలోని దేవాదాయ డెప్యూటీ కమీషనరు పుత్తర్వులు జారీచేశారు.

బందరు అసిస్టెంటు కమీషనరు రెండేళ్ళ క్రితం గణపేశ్వరంవెళ్ళి దేవాలయముల రికార్డులు అస్తులు పరిశీలించి దేవాలయముల నిధుల దుర్వ్యయము, అక్రమపాలన, అధికార దుర్వినియోగము మొదలగు విషయములను కమగొంగ రిపోర్టు చేయగా, విజయవాడ డెప్యూటీ కమీషనరు రెండు దేవాలయములకు సంబంధించి 88 అధికారులతో ట్రస్టీకి నోటీసు యిచ్చారు. అనేక వాయిదాల అనంతరం ట్రస్టీ కోర్కెనుసరించి విజయవాడనుంచి కాకినాడ డెప్యూటీ కమీషనరుకు క్రింద పేర్కొన్న కేసును ట్రాన్స్‌ఫర్ చేశారు.

ఈ సంవత్సరం జూన్ 12 వ తేదీన తుది పుత్తర్వులుయిస్తూ దేవాలయ పరిపాలన నిర్వహణకు అయిదుగురితో ధర్మకర్తలను యేరియా కమిటీ నియమించినటులను, యెగ్జిక్యూటివ్ ఆఫీసరును నియమించుటకును కాకినాడ డెప్యూటీ కమీషనరు తెలియజేశారు.

శ్రీ గణపేశ్వరస్వామికి 100 యెకరములు, శ్రీ సంగమేశ్వర స్వామికి 80 యెకరములభూమిఉంది. సంవత్సరమునకు కనీసము 25 వేల రూపాయలు ఆదాయము రావచ్చును

కందివాడ పోలీసు పటేలు సస్పెన్షన్

హెడ్మాస్టర్ పై దౌర్జన్యం జరిపిన నేరం

హైదరాబాద్, జులై 27

చేవెళ్ళ తాలూకాలో కందివాడ గ్రామము జూనియర్ బేసిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ వై. యాదవరెడ్డిపై దౌర్జన్యం జరిపినందుకు చేవెళ్ళ సబ్‌యినస్పెక్టర్ అగ్రామం పోలీసు పటేలును సస్పెండు చేసి విచారణ ప్రారంభించారని తెలియచున్నది. పాఠశాలలో 4 వ తరగతి చదువుకున్న పోలీసు పటేల్ కుమార్తె స్కూలు ఫీజు యివ్వనందున ప్రధానోపాధ్యాయుడు హెచ్చరించిన కారణంగా యీ దౌర్జన్యం జరిగినదని తెలియుచున్నది. పోలీసు పటేల్ సర్పంచ్‌తోవచ్చి ప్రధానోపాధ్యాయుని దుర్భాషలాడి కొట్టినారని డి. డి. ఓ. కు నివేదింపబడినది. స్టేట్ టీచర్స్ యూనియన్ నిందితుల పట్ల తగు చర్య సత్వరం తీసుకోవాలని ప్రభుత్వాధికారులతో సంప్రదించుచున్నది. (వ్రా వి.)

శ్రీ కుంభారాం ఆర్యవాదన

న్యూఢిల్లీ, జులై 27

రాజస్థాన్ కాంగ్రెస్ క్రమశిక్షణా రాహిత్య వ్యవహారాలన్నింటిపైనా కొత్తగా పూర్తి విచారణ జరిపించాలని తిరిగి తిరుగుబాటు వర్గం నాయకుడు శ్రీ కుంభారాం ఆర్య నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తాను కాంగ్రెస్ హైకమాండును అగౌరవపరిచే ప్రకటన ఏదీ చేయలేదని శ్రీ ఖుదూబాయ్ దేశాయి నివేదిక నిష్పక్షపాతమైనది కాదని మాత్రమే చెప్పానని శ్రీ ఆర్య అన్నారు.

వనితా మహావిద్యాలయ

పూర్వపు.

యు. డబ్ల్యు. సి. ఏ. కాలేజ్ ఫర్ వుమెన్

గ్లిలిసన్ గార్డెన్స్, హైదరాబాదు.

శిక్షణనిచ్చు కోర్సులు:

ప్రి యూనివర్సిటీకోర్స్

ప్రాంతీయ భాషలు	తెలుగు- హిందీ ఉర్దూ- అరబిక్
సైన్స్ అప్షనల్స్	(1) ఫిజికల్ సైన్సెస్ (2) బయాలజికల్ సైన్సెస్
హ్యూమానిటీస్ అప్షనల్స్	(1) హిస్టరీ-ఉర్దూ (2) హిస్టరీ-తెలుగు (3) హిస్టరీ-హిందీ (4) హిస్టరీ-సివిక్స్ (5) హిస్టరీ-సోషియాలజీ (6) హిస్టరీ-ఎకనమిక్స్ (7) సివిక్స్-ఎకనమిక్స్ (8) ఉర్దూ-అరబిక్

3 సం॥ల డిగ్రీకోర్సులు:

ప్రాంతీయ భాషలు	(1) తెలుగు (2) హిందీ (3) ఉర్దూ (4) అరబిక్

బి. ఎస్. సి. (అప్షనల్స్)

(1) జూలజీ, బాటనీ, కెమిస్ట్రీ

బి. ఏ. 1. మోడర్న్ లాంగ్వేజ్ (ఉర్దూ-తెలుగు)	-జాగ్రఫీ-సోషియాలజీ
2. -డిటో-	-జాగ్రఫీ-ఎకనమిక్స్
3. -డిటో-	-హిస్టరీ-పొలిటికల్ సైన్స్
4 -డిటో-	-అరబిక్-సోషియాలజీ
5. -డిటో-	-అరబిక్-ఎకనమిక్స్

ప్రవేశములు 31-7-1962 వరకు గలవు.

ప్రిన్సిపాల్

హైకోర్టువారి ఆజ్ఞతో

పైగా ఆస్మాన్ జాహీ వారి అస్తుల

వేలం అమ్మకం

1958 యొక్క సి. ఎస్. నెం-7 సుల్తాన్ జహాన్ బేగం వర్సెస్: జహీర్ యార్ జంగ్

జులై 29 తేది, ఆదివారం

మొదటి వేలం ఉ॥ 11-10 గం. లకు:- పాగాంలో నెం. 691 నెలకు రు 214-28 న. పై అద్దె వచ్చునది ఒక గొప్ప విశాలమైన భవనము మరియు నెం. 690 ఒక మల్లీ మరియు దానికి ప్రక్కన ఉన్న నెం 691/18 ఒక గది.

రెండవ వేలం సా॥ 3-00 గం॥ లకు:- జహాను మాలో గల స్థలములు

(1) 12931 చదరపు గజముల పెద్దేడు గ్రౌండు.
(2) 7260 చ. గ. ల గిడ్డంగి స్థలము.
(3) 3 ఎకరములు లేక 14520 చ. గ. ల. గ్రాస్‌గారి కెదురుగా నున్న భూమి.
(4) 15650 చ. గ. ల దావా భూరి స్థలం.

నిర్ణీత స్థలములలో బహిరంగముద్వారా అమ్మబడును.

వివరములతో కూడిన కరపత్రములు వంచిపెట్టబడుచున్నవి.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

దివాన్ దేవిడి, హైద్రాబాద్. ఫోన్: 5111

బాంబెమార్బుల్ & టైల్స్ మార్ట్

వ్యాపారస్తులు, కంట్రాక్టర్లు

ఈక్రింది వాటిలో స్టాకిస్టులుగూడ

* మార్బుల్ (తెలుపు అండ్ రంగులవి)
* పాకాడ్‌రాళ్లు (కలుపైనవి మరియు మనుపైనవి)
* మొసైక్ అండ్ గ్లేజ్డ్ టైల్
* రంగుల ఇసుకలు

5-2-997 నిజాంపాహిరోడ్,

హైదరాబాద్.

Saba.

అస్తి అమ్మకము

హైదర్‌గూడా మెయిన్ రోడ్‌లో గల ఒక ఆధునాతనమైన భవనము స్వాధీనముతో అమ్మకమునకు సిద్ధముగా వున్నది.

సంప్రదించండి:-

మోడర్న్ గవర్నమెంట్ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్,

మాలకుంటరోడ్, హైదరాబాద్

ఫోన్: 5897.

12 వ సంయుక్త వారం

ప్రకాష్ పిక్చర్స్:

హరియాలి-ఔర్-రాస్తా

తా: మాలాసిన్హా, మనోజ్‌కుమార్, శశికళ, హెలెన్, ఓంప్రకాష్.

దర్శకత్వం: విజయభట్. ప్రఖ్యాత సంగీత దర్శకుడు: శంకర్ జైకిషన్.

ఐనంత్ హైదరాబాద్ ఫోన్: 84472

ఆటలు: 3-00, 6-15, 9-30.

—ఫేమస్ పిక్చర్స్ రిలీజ్.

11 వ సంయుక్త వారం!

నవజ్యోతి ఫిల్మ్స్ వారి

కలిమిలేములు

తా॥ నాగేశ్వరరావు, కృష్ణకుమారి, గుమ్మడి, జి. వరలక్ష్మి, రమణారెడ్డి.

సాగర్- (హైదరాబాద్)

ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు సెలక్టు బొల్లారం | విజయ హనుమకొండ | హనుమాన్ మహబూబ్‌నగర్

—వాణి రిలీజ్.

వెండి, బంగారు ధరలు

ముద్రాల రాఘవులుగారి చంద్రయ్య
ఫోన్ నెం. 4600.
హైదరాబాద్, జులై 27

బంగారం	125-50
ఆర్నోక్ ఫీస్	125-75
నవరత్న	72-00
వెండి (100)	211-00
డాలర్	2-19

ప్రకటన

యిందుమూలమున సమస్త జనులకు తెలియపరచునది యేమనగా యింటి నెంబరు (1-2-177) గలది భువనగిరి గంజులో గంగిసెట్టి నారాయణ, యాదగిరి, జగతయ్య గారలు యజమానులు వహక్కుదారులు వుండిరి వీరి ముగ్గురితప్పయికయెవరుదీనికి హక్కుదారులు కారు యిట్టి ఇల్లును ఈ ముగ్గురు తప్ప యెవ్వరికే కాని- రహాన్, బై ముంతఖిల్ చేసే అధికారం లేదు యిట్టి ప్రకటన తర్వాత యెవ్వరే కాని పై ముగ్గురు తప్ప రహాన్ వ విక్రయించి బై చేసిన చెల్లనేరదు అట్టి రహాన్ బై వ ముంతఖిల్ నుండి యేమి హక్కు దొరుకబోదు మరియు హర్జా వ ఖర్చా వాటి జిమ్మేదారీలు కొన్న వారిపై వుండగలదు.

ఇట్లు
బై నులాబొద్దీన్ సయీద్
బి. ఏ ఎల్ ఎల్ బి.
అడ్వొకేట్
భువనగిరి.

సెంట్రల్ రైల్వే

నోటీసు

నికింద్రాబాద్ గూడ్స్ ఆఫీసులో గల ఎవరికి సంబంధించనట్టి ఎవరుల్లెయిముచేయనట్టి సామాన్ భారాధ్యక్షుని వహాన 1962 ఆగస్టు 19 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు భారతరైల్వేల చట్టము సెక్షన్ 55, 56 ల క్రింద బహిరంగ వేలము చేయబడుతాని ఈ సామాను వివరముల తెలిపే పట్టిక నికింద్రాబాద్ లోని అన్ క్లెయిమ్డ్ గూడ్స్ ఆఫీసు నోటీసు బోర్డుపై ఉంచబడింది. ఈసామాను పరిధైనవర్ణన బాణ్యత సంఖ్యను గూర్చి రైల్వే యాజమాన్యము ఎట్టి బాధ్యతను వహింపబోదు హార్జీలో ఉంచకుండా ఉపసంహరించుకునే హక్కు రైల్వే వారికి కలదు 1962 ఆగస్టు 19 వ తేదీ శనివారం ఉదయం 11 గంటల నుండి పగలు 1 గంట వరకు మరియు పగలు 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ సామానును పరీక్షించుకోవచ్చును.

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, జులై 27

(క్వింటల్ ధరలు.
(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)

పాలకుర్కులు బియ్యం	66-00 69-50
గుజ్జలు	61-00 62-50
నెం. 19 నెంబర్లు	55-00 60-00
దొడ్డుబియ్యం	52-00 54-00
గర్కులు	53-00 55-00
జానకరాలు	58-00 62-50
బంగారు తీగెలు	66-00 67-50
గొట్టెబియ్యం	44-00 49-00
24 నెంబర్లు	65-00 68-00
ఎస్.జి.కె. బియ్యం	64-00 66-00
కొత్తసాంబర్లు	68-00 70-00
పాతసాంబర్లు	
కుసుమ బియ్యం	60-00 61-00
పచ్చజొన్నలు	40-00 48-00
చట్టిజొన్నలు	42-00 45-50
తెల్లజొన్నలు	49-00 52-00
పసుపు	170-00 175-00
కందులు పెద్దవి	58-00 56-15
కందులు చిన్నవి	58-00 57-00
మినుములు	78-00 85-00
సెనగలు	50-00 58-00
పెసలు	44-00 49-50
ఉలవలు	30-00 30-50
వెల్లుల్లి	60-00 66-00
మిరపకాయలు	145-00 228-00
చింతపండు	72-00 105-00
పుల్లిగడ్డ	16-00 19-00
యెల్లిగడ్డ	92-00 105-00
తెల్లనువ్వులు	110-00 188-00
ఆముదాలు	62-00 64-00
ధనియాలు	56-00 66-00
కుసుమలు	56-00 58-75
ఇలాతిపల్లు పెద్దది	100-00 104-00
ఇలాతిపల్లు నం: 1 కి	76-00 82-00
అన్ని గోధుమలు	64-00 78-00
శర్బతి గోధుమలు	58-00 62-00
పత్తిగింజలు	84-00 89-00
కందిపప్పు పెద్దది	80-00 82-00
కందిపప్పు చిన్నది	76-00 78-00
సెనగపప్పు	55-00 61-00
మినుపపప్పు	108-00 110-00
పెసరపప్పు	66-00 68-00
పల్లుమూ నె10కిలోలు	18-12 18-25
కల్నిపిండి	25-00 25-25

పాఠశాలల భవనముల కొరత

ఉపాధ్యాయుల ఇబ్బంది

మహబూబ్‌నగర్, జులై 27

మహబూబ్‌నగరం జిల్లా మొత్తములో దాదాపు 1500 వందల పాఠశాలలు కలవు వీటిలో ఇంచుమించు 5000 వేల మంది ఉపాధ్యాయులు ల క్షలు ఐదు వేల మంది విద్యార్థులకు ప్రస్తుతము విద్యగరవుచున్నట్లు తెలిసినది. ఇందులో స్వంత భవనాలుగల పాఠశాలలు చాల తక్కువగా నున్నందున భవనాలులేని పాఠశాలల ఉపాధ్యాయులు చాలా శ్రమపడుచున్నారు. జిల్లా మొత్తములో ఆరువందల పాఠశాలలకు మాత్రము స్వంత భవనములు నిర్మించబడినవట. చిన్న చిన్న గ్రామాలలోని ఏకోపాధ్యాయ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామాలలో పాఠశాలలకు తగిన స్థలములు లభింపక పాఠశాల నిర్వహణపట్ల ఆశ్రద్ధ వహించుచున్నారట. వీరికి గ్రామాలలో నివసించుటకు ఇండ్లు దొరకడము కూడా ఒక సమస్యగా నున్నది. అభివృద్ధి ప్రణాళికల నిర్వహించు పంచాయతీ సమితులు గ్రామ పంచాయతీలు పాఠశాలల భవనముల గూర్చి శ్రద్ధవహించక పోవటము చాలా శోచనీయమని భావించబడుతున్నది. రానురాను విద్యార్థుల సంఖ్య పెరిగిన కొద్దీ ప్రాథమిక పాఠశాలలు మాధ్యమిక పాఠశాలలుగా మారుచున్న ఈనాడు ఉపాధ్యాయులకు భవనముల కొరత ఒక పెద్ద సమస్యగా ఏర్పడినది. భవనములుగల పాఠశాలల స్థితిగూడా విచిత్రముగా నున్న . ఏనాడో నిర్మింపబడిన ఈ భవనాలు కొన్ని పైకప్పులు చెదిరి వర్షాకాలములో కురిసి విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఇబ్బంది కలుగుటవల్ల పాఠశాలల నిర్వహణ సక్రమంగా జరుగడంలేదు. కొన్ని పాఠశాలల భవనములు శిథిలావస్థలో నున్నవి. వీటి పునర్ నిర్మాణము గూర్చి ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖాధికారికి తెలిపినా శ్రద్ధచూపడములేదట ఉదాహరణకు మనికొండ గ్రామా పాఠశాల పూర్తిగా చెడిపోయి పైకప్పు కూలుటకు సిద్ధముగా నున్నది.

(మా. వి)

ఉత్తర సరిహద్దులో ఇండియా నాటక మాడుతున్నదట

తాము శాంతి కాముకులమని పాకిస్తాన్‌లోని చైనారాయబారి పలుకులు

కరాచి, జులై 27

చైనా పాకిస్తాన్‌ల మధ్య దురాక్రమణ వ్యతిరేక ఒప్పందం కుదిరే అవకాశము లేకపోలేదని కరాచిలోని చైనా రాయబారి టింగ్‌కోయు తెలిపారు.

పాకిస్తాన్ యునైటెడ్ ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈతను చైనా పాకిస్తాన్‌ల సంబంధాలు చాలా సౌమ్యంగా ఉన్నాయన్నారు. ఉభయ దేశాల సంబంధాలు స్నేహపూరితంగా ఉండటానికి పాకిస్తాన్ పత్రికలు తోడ్పడుతున్నందుకు అభినందించారు. ఎక్కువ అమెరికా సహాయాన్ని పొందడానికి భారతదేశము చైనాతో తనకుగల సరిహద్దులో ఉద్రిక్తతను సృష్టిస్తున్నదని పాకిస్తాన్ యునైటెడ్ ప్రెస్ ప్రతినిధి అభిప్రాయముతో ఈతను ఏకీభవించాడు. "ఇదంతా భారతదేశము అమెరికా సహాయము కొరకు ఆడుతున్న ఆటలని మేము చాలా శాంతి కాముకులమని" చైనా రాయబారి తెలిపాడు.

చైనా-పాకిస్తాన్ సరిహద్దుఎల్లలు

రావల్పిండి, జులై 27

చైనా సరిహద్దులోగల పాక్ ఆక్రమిత కాశ్మీర్ భూభాగమగు గిల్గిట్ ప్రాంతములో పాక్ ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు పర్యటిస్తున్నారని, చైనా మరియు ఈ ప్రాంతము మధ్య సరిహద్దు ఎల్లల నిర్ణయించు కొనుటకే ఈ పర్యటన ఉద్దేశింపబడినదని తెలుస్తున్నది. ఈ అధికారి కొన్ని రోజులు హుంజాలో ఉన్నారట. హుంజా మీర్‌తో ఈఅధికారి సరిహద్దు ఎల్లల నిర్ణయించుకొనే విషయము ప్రస్తావించగా అతను ఈ ప్రతిపాదనకు వ్యతిరేకించారట.

.....

(మొదటి పేజీ తరువాయి)

పన్నులు విధించే అధికారం యీబిల్లు ద్వారా సంక్రమిస్తుంది.

న్యాయ పంచాయతులు

బిల్లులోని వివిధాంశాలను పేర్కొంటూ డా: ఎం. చెన్నారెడ్డి సివిల్ క్రిమినల్ కేసుల విచారణకు కన్సిలియేషన్ బోర్డులు, న్యాయపంచాయతుల ఏర్పాటుకు యీబిల్లు అవకాశమిస్తుందన్నారు. ఈ న్యాయపంచాయతులు రు. 15 వరకు జరిమానా విధించవచ్చు. శైదుశిక విధించే అధికారము ఉండదు.

చర్చ వివరాలు

బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ శ్రీ వి. వి. రమణ (కమ్యూ) పంచాయతుల ఏర్పాటు కోసము గ్రామాల్ని కలపడము లేదా విభజించడముకూడదని ప్రతిపాదించారు. గ్రామము ఒక యూనిట్‌గా పంచాయతీ ఏర్పడాలని అన్నారు. శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య (స్వ) పంచాయతుల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు సర్ పంచ్‌లకు అధీనముగా పనిచేయాలని సర్ పంచ్ లేదా ఉపసర్ పంచ్‌లపై అవిశ్వాస తీర్మానాన్ని మోదానికి వాళ్లింట మూడు వంతులమంది ఆమోదించాలన్న నిబంధన సవరింపబడాలని సాధారణ మెజార్టీ చాలునని అన్నారు. రిఫరెండంద్వారా పంచాయత్ సభ్యుల్ని తొలగించగల హక్కు గ్రామసభకు కుండాలన్నారు. గ్రామసభ ఆమోదం మీదనే పంచాయతి కొత్త పన్నుల్ని విధించాలని శ్రీ ఎన్. వెంకటరావు (కాం) కోరారు.

చర్చను ముగిస్తూ శ్రీ పి. శివయ్య (కమ్యూ) పంచాయతుల అధీనంలో వివిధ నిర్మాణ కార్యక్రమాల పత్వర నిర్వహణకై మూడవ్వయిజర్లు ఓవర్ సీర్లుఉండాలని సూచించారు.

సమితుల పరిషత్తుల చట్టం సవరణ బిల్లు

రాష్ట్ర పంచాయతి సమితులుజిల్లా పరిషత్తుల చట్టం (1959) సవరణ బిల్లు కూడా మరో సంయుక్త సెలెక్టు కమిటీకి నివేదించబడింది. ఈ బిల్లు ద్వారా జిల్లా పరిషత్తులు, పంచాయత్ సమితుల కాలవ్యవధికూడా ఐదేళ్ళకు పెంచాలని ఉద్దేశించబడింది,

పంచాయతి సమితులు, జిల్లా పరిషత్తుల్లో ఎస్.సి ఎస్.ఎల్.ఏలు ఓటింగ్ హక్కు కలిగిఉండాలా లేదా అన్న సమస్యపై ఇతమిత్థంగా ఏమీ తేలలేదు కాబట్టి, స్థాయీ సంఘాలకు కలెక్టర్లు అధ్యక్షులుగా ఉండాలా లేదా అన్న విషయం కూడా అలాగే ఉన్నందున వాటిని గూర్చి ఏమీ సవరణలు తలపెట్టలేదని మంత్రి డా: చెన్నారెడ్డి చెప్పారు.

చర్చలో సమితి అధ్యక్షుని ఎన్నిక జరగాలని కమ్యూనిస్టు సభ్యుడొకరు కోరగా ఒక కాంగ్రెసు సభ్యుడు వ్యతిరేకించారు. ఐదేళ్ళ పరిమితికి కాలవ్యవధిని పెంచడానికే శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య వ్యతిరేకించారు.

అంతకుపూర్వం తెలంగాణాలో గ్రామ పంచాయతుల పంచుల అధికారవ్యవధి 1964 జులై 1 దాటకుండా ఉండేవరకూ పెంచేఅధికారం ప్రభుత్వానికి ఇచ్చే బిల్లు ఆమోదించబడింది.

.....

కామన్స్‌సభలో గందరగోళం

కార్మిక ప్రతిపక్షం తెచ్చిన అభిశంసన తీర్మానం ఓటమి

లండన్, జులై 27

బ్రిటిష్ మంత్రివర్గంపై కార్మిక ప్రతిపక్షం తెచ్చిన అభిశంసనతీర్మానం అనుకూలముగా 251 ఓట్లు ప్రతికూలముగా 258 ఓట్లువచ్చి నిన్న కామన్స్ సభలో వీగిపోయింది. ఆ విధంగా బ్రిటన్ ప్రధాని మాక్మిలన్ సభ నారి విశ్వాసాన్ని సాధించుకున్నాడు.

ఈ నెలలో బ్రిటిష్ మంత్రివర్గంలో తీసుకురాబడిన తీవ్రమైన మార్పుల్ని ప్రస్తావించి లేబర్ నాయకుడు హ్యూగైట్ స్కెల్ ప్రభుత్వ వైఫల్యానికిది తిరుగులేని నిదర్శనమన్నాడు.

అభిశంసన తీర్మానంపై జరిగిన చర్చకు జవాబివ్వడానికి కొత్త ఆర్థిక మంత్రి రిజినాల్డ్ మాల్డింగ్ లేవగానే సభలో గందరగోళం జరిగింది. ప్రభుత్వ పారిశ్రామిక పెట్టుబడులు అభివృద్ధి చెంది పటిష్ఠంగా ఉన్నాయని మాల్డింగ్ వివరిస్తుంటే పాత ఆర్థిక మంత్రి సెల్విన్ లాయడ్ వంకకు చూపిస్తూ కార్మిక ప్రతిపక్ష సభ్యులు "మరి ఆయనను ఎందుకు మంత్రిపదవి నుండి తొలగించాల్సి వచ్చింది?" అని కేకలు వేశారు.

ఐరోపా ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ చేరికను గురించి పేర్కొని మాల్డింగ్ ఒకవేళ బ్రిటన్ ఐరోపా ఉమ్మడి మార్కెట్‌లో చేరడానికిదేసే ప్రయత్నాలు విఫలమైనప్పటికీ బ్రిటిష్ వాణిజ్య వ్యాపారాలు దెబ్బతిన లేవనీ బ్రిటిష్ అస్తిత్వం దెబ్బతినదనీ అన్నాడు.

వెనుకబడిన తరగతుల సంక్షేమంనిమిత్తంకృషి

సమన్వయం సాధించాలని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఉద్బోధ

న్యూఢిల్లీ, జులై 27

పెడ్యూల్డు కులాలు, పెడ్యూల్డు జాతుల సంక్షేమం నిమిత్తము జరుగుతున్న కృషి విషయంలో సమన్వయం లోపిస్తున్నదని దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అన్నారు. వెనుకబడిన తరగతులసంక్షేమశాఖల శాఖాధిపతి రాష్ట్ర మంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ శాస్త్రి అయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు కనీసం మూడు నెలకు ఒక్కసారి పెడ్యూల్డు కులాల, పెడ్యూల్డుజాతుల ప్రతినిధులతోనూ, వారి సంక్షేమశాఖ మంత్రులతోనూ సమావేశాలు జరపాలనీ, అట్టి సమావేశాలలో తీసుకొనే నిర్ణయాలు పరిస్థితులు మెరుగు కావడానికి తప్పక తోడ్పడ గలవనీ అన్నారు. అయినఇటువంటి రాష్ట్రమంత్రుల సమావేశాలు ప్రతిపక్షం జరగాలనీ, ఇది సమస్యలను బాగా అర్థం చేసుకోడానికీ, ఇంకా ఎక్కువ సమన్వయం సాధించడానికీ తోడ్పడగలవని ఆయన అన్నారు.

ఈసమావేశానికి హాజరైనవారిలో కేంద్ర కార్మిక, ఉద్యోగ కల్పన, ప్రణాళికా వ్యవహారాల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, సమాజాభివృద్ధి పంచాయతీరాజ్, సహకార వ్యవహారాల మంత్రి శ్రీ ఎస్.కె. డే, దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్, ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ శ్రీమన్నారాయన్, అస్సాము, కేరళ రాజస్థాన్ పంజాబు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మొదలయినవారు కూడా ఉన్నారు.

దేశీయ వ్యవహారాల మంత్రి తమ ఉపన్యాసంలో హరిజనుల, గిరిజనుల పరిస్థితి ఇప్పటికీ హృదయవిదారకముగానే ఉన్నదనీ, వారి సముద్ధరణకు మనం ఎంతోకృషి చేయవలసిఉన్నదనీ, మనం ఒకవంక దేశంయొక్క ఆర్థికాభివృద్ధిని శీఘ్రంగా సాధిస్తున్నప్పటికీ సంఘంలో వెనుకబడిన వర్గాల సంక్షేమం నిమిత్తం ప్రత్యేక కృషిజరగవలసి ఉన్నదని అన్నాడు. పెడ్యూల్డు, ప్రాంతాలను త్వరితంగా అభివృద్ధి పరచడం అవసరమనీ, ఇతర విషయాల దృష్ట్యా కేవలం సాంఘిక న్యాయం దృష్ట్యా కూడా ఇది ఎంతో ముఖ్యమైన సమస్యలని కూడా అన్నారు. జనాభాలో 66 శాతం వరకు పెడ్యూల్డు జాతుల వారు ఉన్న అన్ని ప్రాంతాలలోనూ గిరిజన అభివృద్ధి బ్లాకులు యేర్పాటు చేసే ప్రతిపాదనపట్ల ప్రణాళికాసంఘం సుముఖంగా ఉన్నదనే విషయం వెల్లడిచేశారు. నిధులు లభ్యం అయినప్పుడు ఇతర పెడ్యూల్డుప్రాంతాలలోకూడా ప్రత్యేక బ్లాకులు ప్రారంభించబడతాయని, అన్నారు.

అస్పృశ్యతా నివారణ సమస్యను గురించి ముచ్చటిస్తూ ఆయన కొన్ని పాఠశాలలు లేదా హాస్టళ్ళు మొదలయిన వాటిలో హరిజనులకు ప్రవేశము లేకపోవడం అత్యంత విచారకరమైన విషయమనీ, శాసనాన్ని ఉల్లంఘించిన వారిపై గట్టిచర్య తీసుకోవాలని అన్నారు. ఉపన్యాసం ముగిస్తూ శ్రీ లాల్‌బహదూర్ రాష్ట్ర ప్రభుత్వాలను తమ నివేదికలను సకాలంలో పంపవలసిందిగా కోరారు. కొన్ని రాష్ట్రప్రభుత్వాలు గత ఆరు ఎనిమిది మాసాలుగా నివేదికలను పంపకపోవడము వల్ల ప్రణాళికా రచనలోనూ, కేంద్ర రంగంలో కొత్త ప్రాజెక్టులు మంజూరు చేసే విషయంలోనూ చిక్కులు ఏర్పడ్డాయని కూడా ఆయన తెలియచేశారు.

అటుతర్వాత ప్రసంగించిన పంజాబు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప సింగ్ కైరాన్ వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యక్రమాల నిమిత్తము కేంద్రం ఉదారంగా నిధులు కేటాయించినందుకు కృతజ్ఞత తెలియచేస్తూ హరిజనుల విషయంలో ఇంకా ఎక్కువ శ్రద్ధ వహించవలసి ఉన్నదన్నారు. పెడ్యూల్డు కులాల, పెడ్యూల్డు-జాతుల-సంక్షేమం నిమిత్తము ప్రజలపై ప్రత్యేక పన్ను కూడా విధించవచ్చుననీ, ఇలా ప్రత్యేకపన్ను విధించడానికి వీలుపడని రాష్ట్రాలు తమకు పన్నుల మూలముగా వచ్చే ఆదాయంలో 88 శాతము వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ప్రత్యేకించాలని ఆయన సూచించారు. దీనికి కేంద్రం కూడా సరికొంత సహాయము చేయాలనీ, 20 సంవత్సరాలలో గిరిజనులు, హరిజనులు సంఘంలోని ఇతర వర్గాలతో సమాన స్థాయికి వచ్చేలా చేయడానికి ఒక కార్యక్రమం రూపొందించాలని ఆయన అన్నారు.

చర్చలో పాల్గొంటూ శ్రీ గుల్జారీలాల్ నందా రాష్ట్రాలు తమ వార్షిక ప్రణాళికా పరిమితులను మించకుండా వెనుకబడిన తరగతుల కొరకు ఇంకా ఎక్కువ సొమ్ము కేటాయించుకొంటే, అందుకు ఆ ప్రణాళికా సంఘానికి అభ్యంతరము ఉండదని అన్నారు.

లేబర్ కమీషన్ సూచించిన ప్రకారంగా సుమారు 45% గిరిజన అభివృద్ధి బ్లాకులు ఏర్పాటుచేయడానికి ప్రణాళికా సంఘం అదనపు నిధులు కేటాయించగలదనే విషయం వెల్లడిచేస్తూ శ్రీ నందా ఇంతవరకు అటువంటి 880 బ్లాకుల కొరకు సొమ్ము కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ చర్చలో కేరళ ముఖ్యమంత్రి రాజస్థాను ముఖ్యమంత్రి కూడా పాల్గొన్నారు.

సమాజాభివృద్ధి పంచాయతీరాజ్, సహకార వ్యవహారాల మంత్రి శ్రీ ఎస్.కె. డే చర్చలో పాల్గొంటూ వెనుకబడిన తరగతుల సంక్షేమం నిమిత్తం ప్రస్తుతం కేటాయించిన నిధులు సమంగా చాలవని అన్నారు. సమన్వితమయిన పర్యవేక్షణ లేకపోవడము, పథకాలనుసమన్వయంచేయకపోవడం, కేటాయించిన నిధులను వినియోగము చేయకపోవడము ముఖ్య సమస్యగా ఉందని అన్నారు. ప్రతి రాష్ట్రంలోని గిరిజన సంక్షేమశాఖ కేటాయించిన నిధులు సరిగాఖర్చు పెట్టిందీలేదీచూడవలసి ఉన్నదని. ఈశాఖ నిపుణులసహాయం తీసుకోవాలనీ, కేటాయించిన నిధులు ఎలా ఖర్చుపెట్టాలన్నదికూడా ఒకసమస్యకొన్నిసందర్భాలలోసమస్యే అవుతున్నదని ఆయన అన్నారు.

గ్రామ ప్రాంతాలకు నీటి సరఫరా

సమాజాభివృద్ధి బ్లాకులలో 600,000 బావులు

న్యూఢిల్లీ, జులై 27

వివిధ సమాజాభివృద్ధి బ్లాకులలో 1961 సంవత్సరాంతం వరకు క్రొత్తగా త్రవ్విన వైశేషేమి బాగు చేసిన వైశేషేమి మొత్తం దాదాపు 600,000 మంచి నీటి బావులు ఉపయోగంలోకి వచ్చాయి. మంచి నీటికోసం సాధించడానికి సమాజాభివృద్ధి కార్యక్రమం ద్వారానే కాక మరో మూడు కార్యక్రమాల ద్వారా కూడా కృషి జరుగుతోంది. ఆ మూడు కార్యక్రమాలు ఇవి:- జాతీయ నీటి సరఫరా, పారిశుద్ధ్యం, స్థానిక అభివృద్ధి పనులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యక్రమాలు మొదటి రెండు పంచవర్ష ప్రణాళికల కాలంలోనూ ఇట్టి ప్రాజెక్టులపై దాదాపు రూ. 80 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఇందునిమిత్తం తృతీయ ప్రణాళికలో రూ. 97 కోట్లు కేటాయించారు.

రాబోయే సమాజాభివృద్ధి, పంచాయత్‌రాజ్ వ్యవహారాల వార్షిక సమావేశంలో ఇట్టి ప్రధాన రంగంలో సాధించిన అభివృద్ధిని సమీక్షించడం ఈ రంగానికి సంబంధించిన సమస్యలను గురించి పరిశీలించడం జరుగుతుంది. ఒక్క మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలలో తప్ప ఇతరత్రా ఈ నీటి సమస్యలకు సంబంధించిన అన్ని అంశాలు దృష్టిలో పెట్టుకొని సర్వే జరపడం గానీ దర్యాప్తు శేయడం గానీ జరగలేదు. ఈ సమస్యకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా తెలుసుకొని; వివిధ కార్యక్రమాలు, పంచాయతీ సంస్థల ద్వారా అమలు జరగడానికి ఇంకా ఎక్కువ కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేసే విషయం ఈ సమావేశంలో పరిశీలనకు రావచ్చును.

.....

ఆసియా ఆటల పోటీలకు భారత జట్టు

న్యూఢిల్లీ, జులై 27

జకార్తాలో ఆగస్టు 24 నుండి సెప్టెంబర్ 4 వరకు జరిగే వార్షిక ఆసియా ఆటల పోటీలలో ఎనిమిదిమంది యీ ట్రూప్ వెంబడి ఉంటారు.

దేవరకొండతాలూకాలో వర్షాభావం

దేవరకొండ, జులై 27

శ్రీఅల్లాయార్ ఖాన్ (కలెక్టరు, నల్లగొండ) జులై 19, 20 తేదీలలో దేవరకొండ తాలూకా గ్రామాలందు పర్యటనచేసి రైతులనుకలసి మాట్లాడి వారి స్థితులు విచారించారు. ఈ గ్రామాల్లో ఒకవేల యిరువదిరోజులనుండి వర్షము లేకుండాగా లేదు. పశువులకు మేతలేక చాలా యిబ్బందిగా వున్నది. చెరువు కుంటలలో నీరులేదు. కరువు వచ్చే సూచన కాన్పించుచున్నది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వము సహాయపడగలదని కలెక్టరుచెప్పినారు. దేవరకొండ తాలూకా ప్రతి రెండేళ్ళకొక పర్యాయము కరువుకు గురియగుచున్నది. ఆయన దేవరకొండదగ్గాన ప్రముఖుల సాబున్ సొసైటీకూడా దర్శించారు.

వెంట్లలో పాల్గొనేందుకు 71 మంది క్రీడాకారుల భారతదేశము నుండి పంపుటకు అఖిలభారత క్రీడా సమితి నిర్ణయించినది. యీ 71 మందిలో 17 గురు అథ్లెటిక్స్ హాకీ ఫుట్‌బాల్ ఆటగాళ్ళు చెరి పదహారు వాలీబాల్ ఆటగాళ్ళు పది కుస్తీ పట్టేవాళ్ళు 7 గురు బాక్సింగ్ జరుపుఎత్తుహాటిల్లో పాల్గొనేవారు చెరిఇద్దరు రైఫిల్ షూటింగ్ లో పాల్గొనడానికి 1 ఉన్నారు. వీరు కాక 15 మంది అధికారులు యీ ట్రూప్ వెంబడి ఉంటారు.

16 వ సంయుక్త వారం
విజయా వారి:
గుండమ్మ కథ
(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.
నిర్మాతలు:
నాగిరెడ్డి మరియు చక్రపాణి.
దర్శకత్వం:
కె. కామేశ్వరరావు బి. ఏ.
ప్రభాత్ - హైదరాబాద్
అలంకార్ - సికింద్రాబాద్
ఆటలు: 3-45, 6-00, 9-30.
8 వ వారం:
రామా వరంగల్ మోహన్ నిజామాబాద్
—విజయ విడుదల.

కుటుంబ నియంత్రణ కార్యక్రమ ప్రగతి

ఇప్పటివరకు 1 లక్ష 82 వేల మందికి శస్త్ర చికిత్సా సౌకర్యం

న్యూఢిల్లీ, జులై 27

1956 జనవరినుండి మే 1962 వరకు మన దేశములో కుటుంబ నియంత్రణ కార్యక్రమం క్రింద మొత్తం 182727 మంది శస్త్రచికిత్సచేయించుకున్నారు. వీరిలో 10,186 మంది పురుషులు మిగతావారు స్త్రీలు.

మహారాష్ట్రలో 47058 అవరేషనులు చేయించుకోగా మద్రాస్ రాష్ట్రంలో చేయించుకున్న వారిసంఖ్య 37631, కేరళలో 14155 యు.పి.లో 12447 మైసూరులో 12267 మంది గర్భనిరోధక శస్త్రచికిత్స చేయించుకున్నారు. కేంద్ర ఆరోగ్యమంత్రాంగ కథనాన్ని అనుసరించి మన దేశంలో 70 శాతము ప్రజ పరిమితంగా సంతానాన్ని కోరుతున్నారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని అనుసరించి భారత ప్రభుత్వం ఉచితశస్త్రచికిత్సా సౌకర్యాలు కల్పిస్తున్నది రానున్న మూడేండ్లలో అన్ని జిల్లా మరియు సబ్ డివిజనల్ ఆస్పత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితము అవరేషన్‌లచేసేవార్డులుఏర్పరచగలవు. ఈఅవరేషన్‌లవల్లతి కాక గర్భ నిరోధానికై నోటిద్వారా వాడే ఔషధాలగూర్చి గూడా తగు పరిశోధనలు జరుగుతున్నవి.

రాజమండ్రిలో సహకార నూలుమిల్లు

స్థాపనకు ప్రభుత్వ సంకల్పం

హైదరాబాదు, జులై 27

రు. 60 లక్షల పెట్టుబడితో రాజమండ్రిలో సహకార నూలుమిల్లు స్థాపనకు రాష్ట్రప్రభుత్వం సంకల్పించినదని నేడు శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తెలిపారు.

వాల్తేరులో నౌకా ఇంజనీరింగ్ కళాశాల స్థాపనకుగూడా ప్రభుత్వం యోచిస్తున్నదని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ పి.వి.జి. రాజు సమాధానమిచ్చారు.

ఆర్థిక సహకార శాఖకు మంత్రి మాజీ సైనికుల సహకార సేద్య సంఘాలు మనరాష్ట్రంలో 8 వేల ఎకరాల భూమిని సేద్యం చేస్తున్నాయని తెలిపారు.

రాకపోకలు

ప్రణాళికలు, పంచాయతీరాజ్య శాఖలమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి జులై 29వ తేదీ ఉ: 8.30 గంటలకు విశాఖపట్నానికి బయలుదేరి వెళ్ళి అదే రోజు సా: 6.30 గంటలకు హైదరాబాదుకు తిరిగివస్తారు.

.....

టి.టి.కె.తో అభిప్రాయ భేదాలేమీలేవు

విలేఖరుల ప్రశ్నలకు శ్రీ మురార్జీ జవాబు

న్యూఢిల్లీ, జులై 27

తనకూ, పోర్టుఫోలియోలేనిమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారికి మధ్య అభిప్రాయభేదాలేమీలేవనిఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయి నిన్న అన్నారు.

శ్రీ టి. టి. కె. కేంద్రమంత్రి వర్గములో చేరినందున యేమైనా మార్పు వచ్చిందా అన్న ప్రశ్నకాయన అటువంటిదేమి తనకుతోచలేదని అన్నారు. శ్రీ కృష్ణమాచారి అధీనానగలకోఆర్డినేషన్ శాఖ ఒక సూపర్‌వయిజింగ్ శాఖలాగా ఉండి కదా అని ఒక విలేఖరి ప్రస్తావించగా ఆ శాఖ కోఆర్డినేషన్ శాఖయేగాని సూపర్ శాఖఅని ఎవరూ అనలేదే అని శ్రీ మురార్జీ అన్నారు. కోఆర్డినేషన్ తప్పక అవసరమే నన్నారు.

అయితే రష్యా ఉపప్రధాని మికోయాన్‌ను మీరెందుకు కలవలేదు అని ఒక విలేఖరిప్రశ్నించగా శ్రీ మురార్జీ మికోయాన్ జకార్తానుండి మాస్కోవెళుతూ ఇక్కడ ఆగాడనీ అయితే ప్రతివారూ అయనను కలవాలని నిబంధన ఉందా అనీ అన్నారు.

ఇండియారష్యాల సంబంధాలు పక్రమంగానే ఉన్నాయనీ ఇండియాకు రష్యా మరింత సహాయంచేస్తే మంచిదేననీ కూడా శ్రీ మురార్జీ ప్రస్తావించారు.

28వ సంయుక్త వారం
బాబూ మూవీస్ వారి:
వంచి మనసులు

తా: [illegible] యస్. వి. రంగారావు, సూర్యకాంతం.
నిర్మాత:- సి. సుందరం.
దర్శకత్వం:
ఆదుర్తి సుబ్బారావు
నేటినుండి:
రీగల్ - హైదరాబాద్
రహత్ మహల్
ముషీరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
—శ్రీ ఫిల్మ్స్ విడుదల.